


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 13 ఫిబ్రవరి 2026

పేజీలు 17


## బంజారాల ఆధ్యాత్మిక క్షేత్రం

# సేవాఘడ్


### బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్

**నేటి నుంచి సేవాలాల్ జయంతోత్సవాలు ప్రారంభం**

జాతి పురోగతి సాధించాలంటే సంప్రదాయ పద్ధతులను ఆధునిక జీవన విధానాన్ని కలగలపి జీవించాలని బంజారాలకు మర్గోపదేశం చేసిన మహనీయుడు సంత్ సెవాలాల్ మహరాజ్ అయన 1739 సంవత్సరాల క్రిందట జన్మంచి ఎన్నో మహిమలు చూపరని కధనం. సుగాలి జాతి జాగృతి కోసం అరాటపడిన మహోన్నత వ్యక్తి గా గుర్తింపు పొంది బంజారాలచే పూజలు అందుకుంటున్న సంత్ సెవాలాల్ మహరాజ్ జయంత్యత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు.

### సేవాఘడ్ విశిష్టత

గుత్తి మండల కేంద్రానికి 15కిలోమీటర్ల దూరంలో ఉన్న చెర్లోపల్లి గ్రామం వద్ద రంజీత్ నాయక్ తాండలో గిరిజనులు ఉండేవారు. వారు రాజ ప్రసాదానికి అవసరమైన పాలను అందజేసేవారట ఆ తాండకు పెద్ద దిక్కుగా బీమ్లానాయక్ ఉండేవారు. తనకు ధర్మణీబాయితో వివాహం జరిగి 12 సంవత్సరాలైనా సంతాన బాగ్యం కలగకపోవడంతో బీమ్లానాయక్ అలోచించసాగడు. ఆ తర్వాత దేవతల వరప్రసాదంతో 1739 సం ఫిబ్రవరి 15న రంజీత్ నాయక్ తాండలో సెవాలాల్ బాయి జన్మించారు. సెవాలాల్ జన్మనంతరం అయన తండ్రి బీమ్లానాయక్ గ్రామంలో ఒక నాయకు వ్యవహరిస్తు గిరిజనులకు అండగా ఉంటు కట్టపై కూర్చుని పంచాయతీ తీర్పులు చేప్పేవారని కథనం. ఆ కట్టనే బీమ్లానాయక్ కట్ట అని పిలుస్తారు.



గుత్తి, మేజర్ న్యూస్

04

## పరీక్షల ఏర్పాట్లపై

# కలెక్టర్ సమీక్ష..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధికారుల తో సమీక్ష నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో విద్యాశాఖతో పాటు పలు శాఖల అధికారులతో నిర్వహిం చిన సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి, మార్చి నెలలో జరగను న్న పరీక్షలు సజావుగా జరిగే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. విద్యార్థులు ఉదయం 8:30 గంటల లోపు పరీక్ష కేంద్రాలతో చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని, 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెంట్ మినహా ఇతరులకు మొబైల్ ఫోన్ లు నిషేధమని స్పష్టం చేస్తూ, సున్నితమైన పరీక్ష కేంద్రాలను తానే స్వయంగా సందర్శిస్తానని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు అధికారులు జారీ చేసే సూచనలను పాటించి సహకరించాలన్నారు.



## ఐసిడిఎస్‌లో అవినీతి ఆరోపణలపై

# నేడు ఆర్జెడి విచారణ..

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ శాఖ అధికారులపై వస్తున్న అవినీతి ఆరోపణలపై నేడు ఆర్జెడి రోహిణి విచారణకు రానున్నారు.అంగన్వాడీ కేంద్రాలు, శిశు అభివృద్ధి పథకాలు, శాఖా కార్యాలయాలు, వన్ స్టాప్ కేంద్రాలలో ప్రభుత్వ నిధులు పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతున్నాయనే తీవ్రమైన ఆరోపణలు రాగా, వీటిపై విచారణ జరపాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు ఐసిడిఎస్ ఉన్నతాధికారులకు పలువురు ఫిర్యాదు చేశారు. వీరి అవినీతి వల్ల చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరకుండా పోతున్నాయని, స్టేషనరీ సరఫరా పేరుతో అక్రమాలు జరుగుతున్నాయని, అందులోనూ నాసిరకం వస్తువులు పంపిణీ చేసి భారీ ఎత్తున నిధులు కైంకర్యం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. 5,000 విలువ కూడా చేయని పోస్టర్లకు 1,50,000 చొప్పున బిల్లులు తయారు చేసి, పన్నుల వివరాలు లేకుండానే నిధులు డ్రా చేసినట్లు ఆరోపించారు. అంగన్వాడీ పైలట్ పథకం కింద ముప్పై ఆరు లక్షలు, సౌందర్య సామగ్రి పేరుతో 6 లక్షలు -- మొత్తం 42 లక్షల రూపాయల నిధులు బినామీ సంస్థల ద్వారా దోపిడీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బినామీ సంస్థల ద్వారా నాసిరకం స్టీల్ సామగ్రి

మిగతా 3లో

## పంచాయతీ అభివృద్ధి

# అధికారులకు పనిభారం..!!

02

- చెత్త సేకరణ పర్యవేక్షణ, పన్నుల వసూలు, సర్వేలతో రోజువారీగా బిజీబిజీ
- నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తిచేయాలని ఉన్నతాధికారుల హుకుం
- గ్రామస్థాయిలో ప్రజల నుంచి సహకారం లేక.. లక్ష్యాలు చేరుకోలేక అవస్థలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :

పంచాయతీ అభివృద్ధి అధికారులు (పీడీవోలు) విధి నిర్వహణలో.. శక్తి మించిన.. పనిరభారంతో.. రోజురోజుకు తీవ్ర మానసిక ఒత్తిడికి గురౌతూ... తప్పనిసరి పరిస్థితుల్లో .. కుటుం బం కోసం ఉద్యోగాన్ని కాపాడుకుంటూ నెట్టుకొస్తున్నారు.




## పారిశుధ్య పనులలో

# నిర్లక్ష్యం వద్దు

### రోడ్లపై ఎక్కడా చెత్త కనపడకూడదు

**కమిషనర్ జస్వంత్ రావు**

అనంతపురము కార్పొరేషన్ మేజర్ న్యూస్ :

పారిశుధ్య పనులలో కార్మికులు, మేస్త్రీలు, ఉద్యోగులు నిర్లక్ష్యం వహించవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు సూచించారు. గురువారం నగరంలో ఆయన పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారులలో ఎక్కడే గాని చెత్త కనపడకూడదని సంబందిత పారిశుధ్య సిబ్బంది కి ఆదేశించారు. అందరూ శానిటేషన్ ఇన్స్పెక్టవర్స్, శానిటేషన్ సెక్రేటరీస్, మేస్త్రీలు , పారిశుధ్య కార్మికులు సమాయపాలనలు ఉదయం 5.30 గ. నుండి 10.00 గ. వరకు, మధ్యానం 2.00 గ. నుండి 5.00 గ. వరకు హాజరుకావాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ లో చెత్త సేకరణ .. ట్రాక్టర్లు.. ప్రతి రోజు మూడు ట్రిప్పులు తిరుగుతూ చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించాలని ఆదేశించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నగరపాలక సంస్థ అందిస్తున్న చెత్త సేకరణ సదుపా యాలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన కమిషనర్

మిగతా 4లో

## ప్రస్తుతమే కాదు.. భవిష్యత్తులోనూ భారీ మెజార్టీ మా లక్ష్యం : తలారి రంగయ్య



కుందుర్పి మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో నేను సమన్వయకర్తగా ఉన్నాను. ప్రస్తుతమే కాదు భవిష్యత్తు లోనూ ఈ నియోజకవర్గంలో నేనే స్పష్టం చేసిన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్య. గురువారం మండలంలోని బసాపురం గ్రామంలో నిర్వహించిన వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ తనకు సీటు ముఖ్యం కాదని, రాబోయే ఎన్నికల్లో వచ్చే భారీ మెజార్టీ ఏ ముఖ్యమని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం శ్రమించి పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత గుర్తింపుని ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని రంగయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూరి, హనుమంత రాయుడు, ఎమ్మెస్ రాయుడు, స్థానిక సర్పంచ్ బొమ్మయ్య, గంగాధర్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు,రాష్ట్ర బీసీ సెల్ సహాయ కార్యదర్శి ఈ రాము మండల ప్రధాన కార్యదర్శి ఈరన్న, మాజీ రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 17న యన్నప్ప తాత రథోత్సవం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామంలో వెలిసిన యన్నప్ప తాత రథోత్సవం ఈ నెల 17వ తేదీ జరుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. 16వ తేదీ సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం, మహా మంగళహారతి తీర్థప్రసాదాలు ఉంటాయన్నారు. 17వ తేదీ సాయంత్రం యన్నప్ప తాత రథోత్సవం అంగారావు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ రంగులతో సుందరంగా అలంకరిస్తున్నారు. వచ్చే భక్తుల కోసం గ్రామస్తులు ఆలయం ప్రాంతంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే భక్తులకు విద్యుత్ సౌకర్యము, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ రథోత్సవం నిర్వహిస్తున్నారు.

## త్రాగునీటి కొళాయి వద్ద దుర్వాసన... -పట్టించుకోని అధికారులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం గోవింద్ వాడ ఎన్నప్ప తాత దేవాలయానికి వెళ్లే రహదారిలో పబ్లిక్ కొళాయి వద్ద దుర్వాసన కంపు కొడుతున్న పట్టించుకోని నాథుడే కరవయ్యా రు. తాగునీరు కొళాయి వద్ద మురికి నీరు నిలువ ఉండడంతో త్రాగునీరు కల్తీ అవుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. తాగునీరు కల్తీ అవుతే ప్రజలు అనారోగ్యం పాలవుతారని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని త్రాగునీటి కొళాయి వద్ద ఉన్న మురికి నీరు చెత్తాచెదరం తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## శ్రీదుర్గాంజనేయ స్వామి కొండపై గోశాల నిర్మాణానికి భూమి పూజ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువుకట్ట పైన వెలసిన శ్రీ దుర్గాంజనేయ స్వామి దేవాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన అనిమల్స్ హాస్టల్ గోశాల నిర్మాణంనకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు అధికారులు భూమి పూజను నిర్వహించారు. ఎంపీడీఓ భాస్కర్,ఏపీఓ సావిత్రి ఆధ్వర్యంలో గోశాల నిర్మాణానికి కాంట్రాక్టర్ దండు సతీష్ భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈపీ దామోదర్ ,పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి మరియు టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధి అధికారులకు పనిభారం..!!

» మొదటి పేజీ తరువాయి

ఒత్తిడి, అధికపని భారం తట్టుకోలేక రాష్ట్రంలో పలువురు పంచాయతీ అభివృద్ధి అధికారులు మృతి చెందారంటే... ఎంత మానసిక ఒత్తిడి గురౌతున్నారో అర్థమవుతుంది. రోజు ఉదయం 6 గంటలకు గ్రామ పంచాయితీలో చెత్త సేకరణ పనుల పర్యవేక్షణతో పంచాయతీ అభివృద్ధి అధికారుల విధి నిర్వహణ మొదలైతే.. ఉదయం 10:30 గంటల లోపు మళ్లీ పంచాయతీ ఆఫీసుకు వెళ్లి.. ప్రభుత్వ, ఉన్నతాధికారులు విధించిన లక్ష్యాలను సమీక్షించుకుని.. ముఖ్యంగా ఇంటి పన్నుల వసూలు, స్వామిత్ర యాప్ సర్వే, వర్మీ కంపోస్టు యార్డుల నిర్వహణ, స్వర్ణ పంచాయితీ వెబ్ సైట్లో ఇంటి యాజమానుల ఇంటి వివరాల అప్డేట్, గ్రామాల్లో తాగునీరు, వీధి దీపాల సమస్య పరిష్కారం, గ్రామ సభల నిర్వహణ, అభివృద్ధి,సంక్షేమ పథకాల పర్యవేక్షణ ను.. సచివాలయాల, పంచాయతీ ఉద్యోగులను సమన్వయం చేసుకుని.. సాయంత్రం లోపు మళ్లీ ఉన్నతాధికారులకు రోజు వారి ప్రగతి నివేదికను పంపించాల్సి ఉంటుంది. ఇక్కడే గ్రామస్థాయిలో ప్రజల నుంచి సరైన సహకారం లేక, రాజకీయ ఒత్తిళ్ల కారణాలు, పంచాయతీ సిబ్బంది తక్కువ ఉండటంతో..నిర్ణీత గడువులోగా.. ఉన్నతాధికారుల నుంచి.. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడంలో..అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయి. లక్ష్యాలను చేరు కోలేకపోతే.. ప్రభుత్వం..ఉన్నతాధికారుల నుంచి..మెమోలు.. ఇస్తారమోనని.. శాఖపరమైన చర్యలు తీసుకుంటారేమోనని..భయం, ఒత్తిడికి గురౌతూ... అనారోగ్యాలు, వ్యాధుల భారిన పడుతున్నారు. ప్రస్తుతం 2025- 26 ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గరకు వస్తుంటంతో.. పంచాయతీలో ప్రజల నుంచి.. ఇంటి పన్నులు వసూలు ఫిబ్రవరి నెలఖోరుగా వందశాతం పూర్తి చేయాల ని.. ఉన్నతాధికారులు హుకుం జారీ చేయడంతో... పీడీవోలు పూర్తిగా పన్నుల వసూలు పూర్తి దష్టి పెట్టి..తీరిక లేని బీజీబీజీగా ఉన్నారు. రాష్ట్ర పంచాయతీ కమిషనర్ దృష్టికి విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు, సమస్యలను పంచాయతీ అభివృద్ధి అధికారులు అసోసియేషన్ నాయకులు వినతి పత్రం ద్వారా తెలియజేశారు. రోజురోజుకు పనిభారం.. మానసిక ఒత్తిళ్లు ఇలాగే కొనసాగితే.. రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లేందుకు పంచాయతీ అభివృద్ధి అధికారులు కార్యాచరణ రూపొందించుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## 14న మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105 వ జయంతిని ఈనెల 14న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో ఉదయం 10:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి కార్యక్రమానికి జిల్లాలోని దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తరలివచ్చి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి... కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో విజేతలుగా అనంత మహిళా టీం : అభినందించిన డిఇఓ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పాఠశాల విద్యాశాఖ రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో విజయం సాధించిన అనంతపురం త్రోబాల్ మహిళా టీం ను ఏపీ పిఈటి అసోసియేషన్, ఎస్ ఏ పి ఈ అసోసియేషన్ అధ్యక్షులు అక్కులప్ప ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి ప్రసాద్ బాబు , ఉప విద్యాధికారి శ్రీనివాసులు హాజరై విజేతగా నిలిచిన మహిళా టీం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎల్ నాగరాజు , సత్యనారాయణ , వేణుగోపాల్ ,కుమార్ రాజా, సిరాజ్ ,ముస్తఫా , ఉపాధ్యాయ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రధాన పైపులైను లీకు



,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ధనాపురం గ్రామం ఎస్సీ కాలనీ ప్రధాన రహదారి పక్కన ఉన్న తాగునీటి ప్రధాన పైపు లైనుకు చిల్లులు పడ్డాయి. దీంతో వాటి నుంచి నీరు వృధాగా పోతుంది. ఆలాగే జలాలు కలుషితమ వుతూ అదే నీటిని ఇక్కడున్న కొన్ని కుటుంబాలు గతిలేక త్రాగునీరుగా తాగుతు న్నారు. అదేవిధంగా ఇక్కడ ఉన్న కుటుంబాల్లో చిన్న పిల్లలో దగ్గు వస్తుంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## బంగారు నగలు, నగదు చోరీ



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రాళ్లానపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. అల్లుగుండు గ్రామ సర్పంచ్ రాజేశ్వరి కోడలు డెలివరీ అయినందున బెంగళూరుకు వెళ్ళింది. ఇంట్లో ఎవరూ లేరని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు కిటికీ కడ్డీలను తొలగించి ఇంట్లోకి చొరబడి చెవి దిద్దులు, రెండు ఉంగరాలు, వెండి మొలతాడు తోపాటు 16,000 నగదు దోచుకెళ్లారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని వారు పరిశీలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రయాణీకుల సౌకర్యార్థం పలు రైలు సర్వీసుల హాల్టింగుల కొనసాగింపు..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులకు ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రయోగాత్మకంగా కల్పించిన హాల్టింగ్ (స్టాపింగ్) లను కొనసాగిస్తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. బెంగళూరు-నాందేడ్-బెంగళూరు మధ్య తిరిగే నంబర్ 16593/94 నాందేడ్ ఎక్స్ ప్రెస్ ను నగరూరు స్టేషన్ లోనూ, యశ్వంతపూర్ నుండి లక్నో వెళ్ళే నంబర్ 22683 లక్నో ఎక్స్ ప్రెస్ ను అనంతపురం స్టేషన్ లోనూ, ఎల్ టి టి ముంబై నుంచి మదురై వెళ్ళే నంబర్ 22101 ఎక్స్ ప్రెస్ ను గుత్తి లోనూ, ఎల్ టి టి ముంబై నుంచి కరైకల్ వెళ్ళే నంబర్ 11017 కరైకల్ ఎక్స్ ప్రెస్ ను గుత్తి, తాడిపత్రి స్టేషన్లలోను, తిరుపతి-హజ్రత్ నిజామోద్దీన్-తిరుపతి మధ్య తిరిగే నంబర్ 12707/08 ఏపి సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ ను రాజంపేటలోనూ, ధర్మవరం నుంచి విజయవాడ వెళ్ళే నంబర్ 17216 ఎక్స్ ప్రెస్ ను గిద్దలూరు, మార్కాపురంలలోనూ, యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నం వెళ్ళే నంబర్ 17212 కొండవీడు ఎక్స్ ప్రెస్ ను కంబంలోనూ, తిరుపతి-బిలాస్ పూర్-తిరుపతి మధ్య తిరిగే నంబర్ 17482/81, పూరి-తిరుపతి-పూరి మధ్య తిరిగే నంబర్ 17479/80 ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను కొవ్వూరు స్టేషన్లలో హాల్టింగులను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మికుడి మృతి సమ్మె ఉన్నా పనికి పిలవడంతో ప్రాణాలు పోగొట్టుకున్న యువకుడు



చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్ :- ఏ సి డబ్బాలా తయారీ పరిశ్రమలో డ్యూటీ కోసం వెళుతూ గోరంట్ల మండలం కాగానిపల్లికి చెందిన రమేష్ (28) అనే యువకుడు అదేమండలంలోని పాపిరెడ్డిపల్లి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా కార్మికుల దేశ వ్యాప్త సమ్మె నేపథ్యంలో చాలా పరిశ్రమలు అన్నీ మూత పడ్డాయి. చిలమత్తూరు మండల పరిధిలోని కోడూరు పంచాయితీ ముద్దప్పపల్లి సమీపంలో ఉన్న వేధా ఇంటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏ సి డబ్బాల తయారీ పరిశ్రమ యాజమాన్యం మాత్రం పని ఉందని నిభందన పెట్టడంతో కార్మికులు యథావిధిగా పనులకు వచ్చారు. ఈ క్రమంలో మృతుడు రమేష్ కూడా గోరంట్ల నుండి ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. పాపిరెడ్డిపల్లి వద్దకు రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో క్రింద పడ్డాడు. తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించినా అప్పటికే అతడు మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వేధా ఇన్టెక్ పరిశ్రమలో కార్మికులు సుమారు 100 మంది పనిచేస్తున్నట్లుగా తెలుస్తోంది. మెజారిటీ కార్మికులకు అనధికారికంగా పనిచేస్తున్నట్టుగా తెలుస్తోంది. కంపెనీ కార్మిక చట్టాలు పట్టించుకోకుండా కేవలం తమ సొంత ఆదాయాల కోసం కార్మికులజీవితాలతో ఆడుకుంటోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీపీఎం నేత ప్రవీణ్ కుమార్ విమర్శించారు. కార్మికుల ప్రాణాలకు ఎవరు భాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. వెంటనే మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ. 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:** ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ తెలుగురాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య పలు ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. షోలాపూర్ నుంచి అనకాపల్లి వెళ్ళే నంబర్ 01477 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ మార్చి 06 నుండి జూలై 10వ తేదీ వరకు తిరుగుతుంది. ఈరైలు ప్రతి శుక్రవారాల్లో ఉదయం 09:30 గంటలకు షోలాపూర్ నుంచి బయలుదేరి శనివారం మధ్యాహ్నం 01:00 గంటకు అనకాపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అనకాపల్లి నుండి షోలాపూర్ వెళ్ళే నంబర్ 01478 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ప్రతి శనివారాల్లో సాయంత్రం 05:35 గంటలకు అనకాపల్లి నుండి బయలుదేరి ఆదివారంరాత్రి 11:50 గంటలకు షోలాపూర్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు అఖల్కోట్, దుధానీ, గంగాపూర్, గుల్బర్గా, వాడి, యాద్గీర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు, అనంతపురం,ధర్మవరం,కదిరి,మదనపల్లి, పీలేరు,పాకాల,తిరుపతి,రేణిగుంట,శ్రీకాళహస్తి, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే కోయంబత్తూరు నుంచి జైపూర్ వెళ్ళే నంబర్ 06181 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 26 నుంచి మార్చి 26 వరకు ప్రతి గురువారం తెల్లవారుజామున 02:30



గంటలకు కోయంబత్తూరు నుంచి బయలుదేరి శనివారం మధ్యాహ్నం 01:25 గంటలకు జైపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో జైపూర్ నుండి కోయంబత్తూరు వెళ్ళే నంబర్ 06182 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు మార్చి 01 నుంచి 29 వరకు ప్రతి ఆదివారం రాత్రి 10:05 గంటలకు జైపూర్ నుండి బయలుదేరి మంగళవారం ఉదయం 08:30 గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు రేణిగుంట,కడప,ఎర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల, మహబూబ్ నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్ స్టేషన్లతోపాటు తమిళనాడు,మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ రాజస్థాన్ స్టేషన్లలోని అజ్మీర్ సహా ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## గవి సిద్దేశ్వర ఆలయ పరిసరాలను పరిశీలించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

**మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా అధిక సంఖ్యలో భక్తుల వస్తున్న నేపథ్యంలో రాయదుర్గం గ్రామీణ సీఐ కే.వెంకటరమణ ఆదేశాల మేరకు కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు మండలంలోని హెచ్ సిద్దాపురం సమీపంలో ఉన్న గవి సిద్దేశ్వర ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవముగా జరుగునున్నాయి...ఈ ఏర్పాటును ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి సిబ్బంది, కమిటీ సభ్యులు తో కలిసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు... ఈ సందర్భంగా రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ ఆదేశాల మేరకు ఆలయ కమిటీ సభ్యులు సూచన మేరకు ఏర్పాట్లు ను పర్యవేక్షించినట్లు ఎస్సై మేజర్ న్యూస్ వివరించారు....

# ఎస్‌విజిఎంలో సైబర్ సెక్యూరిటీ-సోషల్ మీడియాపై జాతీయ సదస్సు





**కళ్యాణదుర్గం, టౌన్ మేజర్ న్యూస్:** డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. గుంతకల్ ఎస్ కె పి డిగ్రీ కళాశాల పీఎం ఉష నిధుల సహకారంతో, బ్లాక్ బక్ ఎడ్యుకేషన్ సారధ్యంలో “డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగం” అనే అంశంపై గురువారం ఈ కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ పి. హర్షలత ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కళ్యాణదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అత్యవసరమని పేర్కొన్నారు. వ్యక్తిగత సమాచారం రక్షణ, ఒటిపి లు, బ్యాంకు వివరాలు పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. విశిష్ట అతిథి సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మరియు బార్ కౌన్సిల్ చైర్మన్ జి. పార్థసారథి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల వినియోగంలో చట్టపరమైన బాధ్యతలు తెలుసుకోవాలని, అవగాహన లేకపోవడం వల్ల చట్టపరమైన ఇబ్బందులు ఎదురుకావచ్చని హెచ్చరించారు. రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న అనంతపురం సైబర్ సెల్ సభ్యుడు, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు జీవన్ సాయి ప్రస్తుత సైబర్ నేరాల రకాలు, నివారణ చర్యలు, ఫిర్యాదు విధానం గురించి సమగ్రంగా వివరించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సోషల్ మీడియా నిపుణురాలు మెర్సీ హెలెన్ బాధ్యతాయుతమైన పోస్టింగ్, ఇతరులకు హాని కలగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని యువతకు సూచించారు. సెమినార్ కన్వీనర్ సూర్యనాగి రెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ అతిథులను సత్కరించారు. అధ్యాపకులు కేశవరావు, శేషయ్య, శ్యామ్, శైలజరాణి, ప్రభావతి, చముందేశ్వరమ్మ, శశికిరణ్, రాధాకృష్ణ, లీలావతి, ఈశ్వర్ రెడ్డి, గణేష్ అనిల్ తదితరులు, ఐక్యూఏసీ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిజిటల్ యుగంలో బాధ్యతాయుతమైన సామాజిక మాధ్యమాల వినియోగం ప్రతి ఒక్కరి కర్తవ్యమని సదస్సు ద్వారా స్పష్టమైంది.

## ఐసిడిఎస్‌లో అవినీతి ఆరోపణలపై

# నేడు ఆర్జెడి విచారణ..

▸▸ మొదటి పేజీ తరువాయి

కొనుగోలుకు రూ.20 లక్షలకు పైగా నిధులు మాయం ఆరోపణలు వచ్చాయి. వన్ స్టాప్ కేంద్రాలలో పనిచేస్తున్న ఉద్యోగుల అర్హతలు, అనుభవ ధ్రువపత్రాలు, ఉద్యోగానికి సమర్పించిన పత్రాలు నిజమైనవేనా అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదు చేశారు. శాఖపరమైన విచారణలో భాగంగా హాజరు నమోదు చేయడం, కొద్ది మాటలు మాట్లాడి విచారణ జరిగింది అంటూ ఫైళ్లను మూసివేయకుండా ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, తూతు మంత్రంగా విచారణలు జరిపి మామ అనిపించరాదని పలువురు ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.

## నూతన కమిషనర్‌ను కలిసిన సచివాలయ ఉద్యోగ సంఘం సభ్యులు



అనంతపురము కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జస్వంత్ రావును గురువారం ఆయన చాంబర్ లో అనంతపురం అర్బన్ సచివాలయ ఉద్యోగుల సంఘం సభ్యులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన కమిషనర్ సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ విధి నిర్వహణలో సమిష్టిగా పని చేద్దామని, ప్రభుత్వ నిర్దేశిత సర్వేలో రోజువారి పురోగతి ప్రదర్శించాలని సూచించారు., ఏదైనా సమస్యలు ఉంటే.. పరిష్కరించు కుంటూ ముందుకు వెళ్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు వీరనారప్ప, జనరల్ సెక్రటరీ వినయ్ కుమార్ , వెంకట సునీల్ కుమార్ , ఎరప రెడ్డి , ధనుంజయ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీస్ అసోసియేషన్ తరపున ప్రెసిడెంట్ ఫణిరాజ్, వైస్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్, జనరల్ సెక్రటరీ మంజునాథ్, మెంబర్ కన్వీనర్ మంజునాథ్ చౌదరి, ట్రెజరర్ సోమశేఖర్, జగదీష్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## బీజేపీ లోనే దళితుల అభివృద్ధికి పెద్దపీట



**కూడేరు మేజర్ న్యూస్ :** బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా కమిటీలో భాగంగా జిల్లా అధ్యక్షుడు జెర్రిపోతుల మలోబులు శివ ఆధ్వర్యంలో గురువారం కమిటీనీ ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు కమిటీని నియమించారు. ఈ సందర్భంగా మలోబులుశ్రీ మాట్లాడుతూ జిల్లా పదాధికారులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాయకులు బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలన్నారు. రాబోయే మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక స్థానాలలో పార్టీ సభ్యులను గెలిపించుకోవాలని సూచించారు.నూతన కమిటీలో కూడేరు మండలం కరుట్లపల్లి గ్రామానికి చెందిన జెర్రిపోతుల సూర్యప్రకాష్ మరియు కే కృష్ణమూర్తిలను జిల్లా కమిటీలో చేర్చుకోవడం జరిగింది.దీనితో కూడేరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కార్మిక హక్కులను కాలరాసే.. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాల్సిందే !!

**అనంతలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో భారీ నిరసన**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కార్మిక హక్కులను కాలరాసే.. లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాల్సిందే నని... లేకపోతే.. కేంద్ర ప్రభుత్వానికి... కార్మికుల గుణపాఠం తప్పదని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. తొలుత ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ బాబు నాయకత్వంలో మున్సిపల్ కార్మికులు ఉదయం కలెక్టర్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్, సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు, సంఘాల నాయకులు కార్మికులు అందరూ కలిసి అంబేద్కర్ సర్కిల్ నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కొత్త లేబర్ నిబంధనల వల్ల ప్రభుత్వ రంగాల్లో కూడా ప్రైవేటీకరణ వేగంగా పెరిగి శాశ్వత ఉద్యోగాలు కనుమరుగవుతాయని తక్కువ వేతనాలు అధిక పని భారం సామాజిక భద్రత కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ముఖ్యంగా మున్సిపల్ కార్మికుల వంటి తక్కువ ఆదాయ వర్గాలపై ఈ లేబర్ కోడ్స్ తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు డాక్టర్ ఎస్ కె తిరుపాల్, జిల్లా ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్ బాబు , సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి వేమన్న, మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు లోకేష్ తదితరులు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక కొత్త లేబర్ కోడ్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్ అసోసియేషన్ నాయకులు, ఎం శివ, వెంకటేశులు, ఓబులేసు లు జోసఫ్, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొడికొండ చెక్‌పోస్టులో తనిఖీలు నిర్వహించిన కమర్షియల్ ట్యాక్స్ అధికారులు

చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని 44 వ నెంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్పోస్టో కర్ణాటక నుండి వచ్చే గూడ్సు వాహనాలను డీసీటీఓ శ్రీలత ఆద్వర్యంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు గురువారం బిల్లులు లేని పలు వాహనాలకు వారు జరిమానా విధించారు. సరైన బిల్లులు చూపకపోతే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.



## గుంతకల్ మున్సిపాలిటీ

# అభివృద్ధి కోసం పనిచేస్తా..!

### మున్సిపల్ కమీషనర్ గా లక్ష్మీదేవి బాధ్యతలు స్వీకరణ



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పనిచేస్తా అని, గుంతకల్లులోనే ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తా అని ఎం.లక్ష్మీదేవి అన్నారు. గుంతకల్లు మున్సిపల్ కమీషనర్ గా ఎం.లక్ష్మీదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఉన్నటువంటి కమిషనర్ నయూమ్ అహ్మద్ ఆదోనికి బదిలీ కావడంతో అతని స్థానంలో గుంతకల్లులోనే మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమీషనర్ గా పనిచేస్తున్న లక్ష్మీదేవి కమిషనర్ గా పూర్తి బాధితులు స్వీకరించారు. కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినందుకు కార్యాలయంలో పనిచేసే అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు తదితరులు ఆమెకు పుష్ప గుచ్చాలను సమర్పించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోనీ ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్య తదితర సమస్యలు లేకుండా చేస్తానని, మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే రాత్రిపూట చెత్త సేకరణ జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రజల సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్యే సురేంద్ర బాబు కృషితోనే

# బీటీపీ పనుల వేగవంతం

### శాసన సభలో కాలవ ప్రశంసలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం , కళ్యాణదుర్గం రైతులు ఆయువుఎ ట్టు అయిన బీటీ ప్రాజెక్టు కు కృష్ణా జలాలను తరలించేందుకై నిధులు మంజూరు కాకపోయినా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పనులను వేగవంతంగా చేయడం అభినందనీయ మని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రశంసించారు. "నిధులు" ఎప్పుడైనా రావచ్చు, కానీ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే తపన సురేంద్ర బాబు గారిలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు .పనులు కూడా చాలా వేగవంతంగా జరగడం సంతోదయాకమన్నారు. సొంత డబ్బుతో ప్రాజెక్టు పనులు చేయడం ఆయన రైతు పక్షపాతి అనడానికి నిదర్శనం అని కాలవ శ్రీనివాసులు అన్నారు. రైతుల ఆశలకు ప్రాణం పోస్తూ.. ఎండిపోయిన భూములు పచ్చగా మారాలి, ప్రతి రైతు ఇల్లు సిరిసంపదలతో తులతూగాలన్నదే ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న ఏకైక లక్ష్యమన్నారు. ఈ నిబద్ధత కళ్యాణదుర్గం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కాలవ కొనియాడారు.

## నేడు 'అనంత' మీదుగా గుల్బర్గాకు ప్రత్యేక రైలు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ప్రయాణీకులరద్దీని దృష్టిలోఉంచుకొని రైల్వేశాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా మీదుగా శుక్రవారం యశ్వంతపూర్–కల్బుర్గీ(గుల్బర్గా)–యశ్వంతపూర్ మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్ నుండి కల్బుర్గీ (గుల్బర్గా) వెళ్ళే నంబర్ 06209 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు శుక్రవారం రాత్రి 10:40 గంటలకు యశ్వంతపూర్ నుండి బయలుదేరి శనివారం ఉదయం 09:15 గంటలకు కల్బుర్గీ (గుల్బర్గా) చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కల్బుర్గీ(గుల్బర్గా) నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నంబర్ 06210 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు శనివారం ఉదయం 10:15 గంటలకు కల్బుర్గీ (గుల్బర్గా) నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 09:40 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు,ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా,యాద్గీర్,షాహ్బాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

## కోడిపల్లి లో సోమనాథేశ్వర ఆలయంలో కుంభాభిషేకం..

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలో గల కోడిపల్లి గ్రామంలో సోమనాథేశ్వర ఆలయంలో కుంబాభిషేక కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకుడు నాగరాజు, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్, కన్వీనర్ అభిలాష్ ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేకంగా సోమనాథేశ్వర స్వామికి ప్రత్యేకంగా అలంకరించి కుంబాభిషేకం, సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వివిధ గ్రామాల నుండి భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు , ఈ కార్యక్రమంలో కోడి పల్లి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మహిళా సంఘాల రుణాల మంజూరు నుంచి

# వసూలు దాకా గందరగోళం

### అభివృద్ధి రుణాలు, అప్పుల ఉచ్చులో మహిళలు




కుందుర్పి మేజర్ న్యూస్ : మండలంలో కెనరా బ్యాంక్ ద్వారా తీసుకున్న మహిళ స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రుణాలు ఇప్పుడు తీవ్ర వివాదాల కు కేంద్రంగా మారుతున్నాయి. అభివృద్ధి పేరుతో ఆర్థిక భరోసా ఇవ్వాల్సి ఉండగా, మహిళా సంఘాలకు మాత్రం సమస్యలు పుట్ట గా మారుతున్నాయని మహిళలు ఆరోపిస్తున్నారు. సంఘాల పేర్ల మీద తీసుకున్న రుణాలు, ఎ సంఘానికి ఎంత మొత్తాలు మంజూరు, ఆ మొత్తం తిరిగి చెల్లింపులకు ఎందుకు ఒత్తిళ్లు పెరుగుతున్నాయి అనే ప్రశ్నలు చర్చనీయా అంశంగా మారాయి. ఒక్కొక్క మహిళా స్వయం సహాయక సంఘంలో పదిమంది సభ్యులు ఉంటారు. పదిమంది సభ్యులు ఎవరో ఒకరు వ్యక్తిగత రుణాలు బ్యాంకు ద్వారా తీసుకుంటారు, ఈ వ్యక్తిగత ఋణం తీసుకునే సభ్యురాలు సరైన సమయం అప్పు ఋణ ఖాతాలో నగదు జమచేయకపోతే, మొత్తం పదిమంది సభ్యులు సంబంధించిన గ్రూప్ ఖాతా నుంచి వ్యక్తిగత సభ్యురాలు ఋణ ఖాతాలో నగదును అనుమతి లేకుండా జమ చేస్తున్నారని మహిళలు వాపోతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో అందరికీ మండలంలో మహిళా సంఘాల వినాలపై సమగ్ర విచారణ చేసి, రుణాలు మంజూరు నుంచి బస్సులు వరకు జరిగిన ప్రతిరేవు పారదర్శకత తీసుకురావాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. పేద మహిళల ఆర్థిక స్వలంబన కోసం రూపొందించిన పథకాలు చివరికి వారికి భాగంగా మారితే దాని బాధ్యత ఎవరిది అనే ప్రశ్నలకు సమాధానం కోసం మండలం మొత్తం మహిళా సంఘాల సభ్యులు ఎదురు చూస్తున్నారు.



బీమ్లానాయక్ కట్ట



కళోకండ్ బావి

# బంజారాల ఆధ్యాత్మిక క్షేత్రం సేవాఘడ్

▸▸ మొదటి పేజీ తరువాయి

కాలక్రమేణా పెరిగి పెద్దవాడైనా సెవాలాల్ బాయి దేశ సంచారం చేసి వెళ్లిన ప్రతి చోట అనేక మహిమలతో ఆకట్టుకునేవారు. బీమ్లానాయక్ కట్టపై ఆశీస్సులై సెవాలాల్ తన బోధనలు చేసినట్లు వారి నమ్మకం వారి నమ్మకం వాటి ఆధారంగా రూ.కోటి రూపాయల వ్యయంతో అక్కడ ఆలయాన్ని నిర్మించారు. 2000సంవత్సరాలలో మొదటి. సారి సెవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. అప్పటి నుండి ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రస్తుతం సెవాలాల్ అలయం సమీపంలో కోటి వ్యయంతో మాత జగదాంబ అలయాన్ని నిర్మించారు. అదేవిధంగా అలయ చుట్టు ప్రక్కల విశ్రాంతి గదులు సమావేశ హాల్ తో పాటు ఏన్నో అభివృద్ధి ట్రస్టు సభ్యులు పనులు చేపట్టారు.

### మందిరం ఏర్పాటుకు రంజీత్ నాయక్ కృషి :

చరిత్ర అధారాలతో సెవాలాల్ మహరాజ్ అలయ నిర్మాణానికి బంజారా నాయకుడు రంజిత్ నాయక్ విశేష కృషి చేశారు. ఇక్కడ గుడి నిర్మణానికి బంజారాలను ఏకం చేసి విరాళాలు సేకరించి గుడి నిర్మాణానికి శ్రీకారం చూట్టారు. అయన కృషితోనే నేడు సెవాలాల్ మహరాజ్ జయంత్యత్సవాలు ఎటా వైభవంగా నిర్వహిస్తున్నారు. అయన మరణాంతరం అయన సతీమణ చంద్ర కళా రంజీత్ నాయక్ ట్రస్టు అద్యక్షులుగా సేవలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సెవాలాల్ ట్రస్టు అద్యక్షుడు జగన్నాద్ రావు కోశాధికారి రవీంద్ర నాయక్ కేశవనాయక్, అశ్వర్థ నాయక్ ట్రస్టు తరుపున అలయ అభివృద్ధి కృషి చేస్తున్నారు.

### 13 నుంచి 15 వరుకు జయంత్యుత్సవాలు :

గుత్తి మండలలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ సేవాఘడ్ లో ఈ నెల 13వ తేది నుండి 15వ వరకు మూడు రోజులు శ్రీ సంత్ సెవాలాల్ మహరాజ్ 287 జయంత్యత్సవాలు విజయవంతం చేయాలని ట్రస్టు అధ్యక్షుడు జగన్నాథ్ రావు రవీంద్ర నాయక్ ఉపాధ్యాక్షులు కేశవ నాయక్ జనరల్ సెక్రటరీ అశ్వర్థ నాయక్ పిలుపునిచ్చారు. సెవాలాల్ ఉత్సావాలపై సేవాఘడ్ లో ట్రస్టు ఆద్యుక్షులు జగన్నాథ్ రావు ఉపాధ్యాక్షులు కేశవనాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ రవీంద్ర నాయక్, జనరల్ సెక్రటరీ అశ్వర్థ నాయక్, ఆర్డిఓ శ్రీనివాసులు, డియస్పి శ్రీనివాసులు, తహశీల్దార్ పుణ్యవతి, మునిసిపాలిటి కమీషనర్ జబ్బర్ మీయా, రామరావు, ఎస్ఐ సురేష్, గుంతకల్లు అయా శాఖల ఆధికారులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.






# పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వద్దు

▸▸ మొదటి పేజీ తరువాయి

నగర శివారులోని డంపింగ్ యార్డ్ ను నగర కమిషనర్ ప్రత్య క్షంగా పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను సమీక్షించారు.చెత్త వేరు చేయడం, శుభ్రత నిర్వహణ, వ్యర్థాల శాస్త్రీయ విధానంలో నిర్వహణ, కంపోస్టింగ్ ప్రక్రియలు తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, కాలుష్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో చెత్త సేకరణ తరలింపు వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

### ఎబిసి సెంటర్ కుక్కల ఆపరేషన్ పరిశీలన :

ఎ.బి.సి కుక్కల ఆపరేషన్ల సెంటర్ ను మునిసిపల్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. వీధి కుక్కల నియంత్రణ మరియు శస్త్రచికిత్స కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎ.బి.సి సెంటర్‌లో జరుగుతున్న కుక్కల ఆపరేషన్లు, శస్త్రచికిత్స అనంతర సంరక్షణ, పరిశుభ్రత ప్రమాణాలు, వెటర్నరీ వైద్యుల సేవలను కమిషనర్ సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు జంతు సంక్షేమ నియమావళిని కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.నగరంలో వీధి కుక్కల సంఖ్య నియంత్రణ, ప్రజల భద్రత మరియు జంతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే కేంద్రంలో పరిశుభ్రత, పారిశుధ్య ప్రమాణాలు మెరుగుపరచాలని సూచించారు.అన్నా కాంటీన్ సందర్శన గుత్తి రోడ్డు లో ఉన్న అన్నా క్యాంటీన్ పనివేళలు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అమలవుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. లబ్ధిదారులకు సమయానికి ఆహారం అందుతున్నదా అని తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహార నాణ్యత క్వాలిటీ రుచిని ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు.సిబ్బంది విధుల నిర్వహణపై సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణకులు షాకీర్ హుస్సైన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నరసింహులు, ఎంహెచ్ఓ, ఓంకార్ టిపిఓ ఐసి దుర్గా, అంజలి, టౌన్ ప్లానింగ్ టిపిఎస్ అంజినేయులు శానిటేషన్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగర శివారులోని ప్రసన్నయపల్లె రేక్ కు చేరిన వివిధ కంపెనీల ఎరువు, కాంప్లెక్స్ ఎరువులను ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్పిక్ కంపెనీ కి చెందిన యూరియా 537.165 మెట్రిక్ టన్నులు,డీఏపి 359.4 మెట్రిక్ టన్నులు,20:20:0:13 కాంప్లెక్స్,397.6 టన్నులు 10:26:25 కాంప్లెక్స్ 397.6 మెట్రిక్ టన్నులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ ఎరువును జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## భూముల సమస్యల పరిష్కారమే

# ప్రభుత్వ ప్రాధాన్యత

**– రెవెన్యూ గ్రామసభలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు మండలంలో భూవివాదాలు లేని మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి భూమి హక్కులు అందేలా చూస్తామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. గురువారం రెవెన్యూ గ్రామసభలో భాగంగా నల్లచెరువు మండల కేంద్రంలోని సచివాలయం-1 వద్దగ్రామసభను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జాయింట్ కలెక్టర్మౌర్య భరద్వాజ్ హాజరయ్యారు. రెవెన్యూ గ్రామసభలో కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ భూముల సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రాధాన్యత అంశమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా, భూముల రికార్డులు సక్రమంగా పరిశీలించి పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. ఉన్నతాధికారులందరూ ఒకే వేదికపైకి వచ్చి సమస్యలను వినడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రెవెన్యూ రికార్డులు పారదర్శకంగా ఉండాలని, భూ వివాదాలు లేని మండలంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గ్రామస్తుల నుంచి వినతులను స్వీకరించి, ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి త్వరి తగతిన పరిష్కరిం చాలన్నారు. గ్రామ స్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసు కువచ్చారు. అనంతరం మండలంలోని గాజే ఖాన్ పల్లి వద్ద మిగులు భూములు, క్లెయిమ్ చేయని భూముల క్రమబద్ధీ కరణకు సంబంధించి రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్య క్రమంలో ఆర్‌డిఓ వివిఎస్ శర్మ, ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ రవి నాయక్, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో మూసి ఉల్లా, ఈ ఓ ఆర్ డి బాబురావు, ఏపీవో మంజునాథ్, ఏపిఎం జయంతి,కార్యదర్శి నరేష్ కుమార్, వీఆర్వోలు ప్రియాంక, జ్యోతి, నిర్మల, జగన్, సిబ్బంది నరేంద్రరావు, రవి, పతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్ స్థలంను సందర్శించిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలోని అడపాల వీధిలో ఏర్పాటు చేయనున్న రైతు బజార్ కోసం కేటాయించిన భూమిని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల విస్తీర్ణం, రాకపోకల సౌకర్యం, రైతులు, వినియోగదారులకు అందుబాటు వంటి అంశాలను అధి కారులు వివరించారు. జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన మౌలిక సదు పాయాల ఏర్పాటు, పార్కింగ్ సదుపాయం, తాగునీటి వసతి, పారిశుధ్యం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. రైతులకు ప్రత్యక్ష విక్రయ వేదికగా రైతు బజార్ సమర్థవంతంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్ శర్మ, తహశీల్దార్ రెడ్డి శేఖర్, వీఆర్వోలు విజయ్, ఓబులేసు, మున్సిపల్ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలు సీజ్

**పరిగి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలంలో బుధవారం అర్ధరాత్రి అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను పరిగి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీరంగరాజుపల్లి రోడ్డు మీదుగా పరిగి చెరువులోకి అక్రమంగా చొరబడి నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ రంగడుయాదవ్ నిర్వహించారు. 2 టిప్పర్లు, 3 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా, చెరువులు, నుండి మట్టి నదుల నుంచి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అటెండర్ ఖాతాలో రూ. 2.60 కోట్లు



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గ పరిధిలోని గాండ్లపెంట మండల ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ మసూద్‌ఖాన్ ఎస్‌బీఐబ్యాంకు ఖాతాలో రూ. 2.60కోట్లు జమయ అయ్యాయి. వివరాలు ఇలావున్నాయి. చెన్నైకి చెందిన ఎస్‌బీఐ బ్రాంచ్ నుంచి అటెండర్ మసూద్‌ఖాన్ బ్యాంకు ఖాతాలోకి రూ. 2.60కోట్లు పొరపాటున జమ అయినట్లు తెలిసింది. ఖాతాలోకి డబ్బులు పడిన విషయాన్ని చెన్నై మేనేజర్ నుండి కదిరి ఎస్‌బీ బ్రాంచ్ మేనేజర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. అపై కదిరి ఎస్‌బీఐ మేనేజర్ ఇదే విషయమై ఎంపీడీఓ కార్యాలయ అధికారులకు సమాచారం అందించారు. కాగా అటెండర్ మసూద్‌ఖాన్ రూ. 40లక్షలు డ్రా చేశాడని, మూడు రోజుల నుంచి విధులకు సెలవు పెట్టినట్లు ఎంపీడీఓ రామక్రిష్ణ తెలిపారు. ఇదే విషయమై అటెండర్ కుటుంబ సభ్యులకు తెలియజేశామని, మసూద్‌ఖాన్ సెల్ స్విచ్ఆఫ్ వస్తోందన్నారు.

## విశ్వకర్మ యోజన కింద పనిముట్లు పంపిణీ



**ఓడిచెరువు, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం కింద లబ్ధిదారులకు మండల కేంద్రంలో గురువారం పనిముట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన సంప్రదాయ వృత్తిదారులకు ఉపాధి అభివృద్ధి కోసం అవసరమైన సాధనాలు అందజేశారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ, విశ్వకర్మ యోజన ద్వారా కార్మికులకు ఆధునిక పరికరాలు, ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం వృత్తిదారుల ఆత్మ నిర్భరతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుతోట హరికృష్ణ, సున్నం పల్లి రంగారెడ్డి, బోడెద్దులవారి పల్లి అశ్వర్థ, బీజేవైఎం నరేష్, కొండకర్ల నాగప్ప, వనుకువారిపల్లివెంకటశివ, ఆకుతోటపల్లి కిష్టప్ప, అంజినప్ప, వెంకటరమణ, కొండకమర్ల మేకల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఇబ్బందులు తొలగించాలి... మనోహర్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** భూముల రికార్డులు, అడంగల్, వన్బి లలో భూసర్వే కారణంగా ఏర్పడిన సాంకేతిక సమస్యల కారణంగా రైతులు నష్టపోకుండా తగుచర్యలు చేపట్టాలంటే గురువారం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం, రైతులకు సమగ్ర యాజమాన్య హక్కులు, కల్పించ డానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూసర్వే కారణంగా రైతులకు చెందిన వన్ బి, అడంగల్ రికార్డులలో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా రైతులు బ్యాంకు రుణాలు పొందడానికి అవరోధంగా మారిందన్నారు. తద్వారా రైతు పంటరుణాలు రెన్యువల్ చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. పంట రుణాల రెన్యువల్ ఆలస్య మైన రైతులు ఆర్థికభారం మోయాల్సి వస్తుందని రుణాలు పొందలేని పరిస్థితి నెలకొంటుందని తద్వారా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంటుం దని, రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా రైతుల నష్టపోకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలంటూ వినతిపత్రం అందజే శారు. రైతుల ఎదుర్కొంటున్న ఈ సమస్యను తెలుగు దేశం పార్టీ ధర్మారం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి రైతులు తీసుకొని వెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు తహసిల్దార్ కు వినతిపత్రం అందజే సినట్లు మనోహర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో పలు తెలుగుదేశం నాయ కులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ఈఎఫ్ నాయకులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ నూతన కమిషనర్ జస్వంత్ రావు ను గురువారం ఆయన ఛాంబర్ లో ఆర్ఈఎఫ్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఈఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో వాళ్ల సంక్షేమం ,సమస్యలు పట్ల సానుకూలంగా వెళ్లాలని చెబుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఉద్యోగుల సమస్యలు ప్రబలంగా ఉన్నాయని వాటిని ప్రత్యేకంగా పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సెలవులు, పెండింగ్ లో ఉన్న ఇతరత్రా ఆర్థిక అంశాల పట్ల పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ , రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వలిగొండ రామకృష్ణ , రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ , అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఉద్యోగులు యాగంటయ్యా, మహేష్ నాయక్, హరి, శ్రీకాంత్, వినోద్ కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ఐఐఐ టి

# ఏర్పాటు చేయండి..

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తి ప్రాంతంలో ఐఐఐ టి ఏర్పాటు చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో అన్ని వసతులతో కూడిన సదుపాయాలు ,మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని,ట్రిబుల్ ఐటీ ఏర్పాటు చేయడం వల్ల శ్రీ సత్యసాయి జిల్లాతో పాటు అనంతపురం, కర్నూలు జిల్లాల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందనీ గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాలకు కలిపి కేవలం బుక్కపట్నం లో మాత్రమే డిగ్రీ కళాశాల ఉందని, 2018 లో అప్పటి మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చొరవతో ప్రభుత్వం రూ. 3 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశారని,మొదటి విడతలో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయడంతో కొంతవరకు డిగ్రీ కళాశాల పనులు మొదలయ్యాయన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం డిగ్రీ కళాశాల నిర్మాణ పనులకు నిధులు ఇవ్వకపోవడంతో కళాశాల నిర్మాణం పూర్తిగా ఆగిపోయిందన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన డిగ్రీ కళాశాల నిర్మాణం పనులు చేపట్టే విధంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి త్వరగా వాటిని పూర్తి అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర అడిగిన ప్రశ్నలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ పుట్టపర్తి లో ట్రిబుల్ ఐటీ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర చెప్పిన వాటిలో రాష్ట్రంలో ఐఐఐ టీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని,వీటిపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో నిధుల మంజూరు విషయంపై చర్చించినట్లు మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏ క్యాంపస్ లో చదువుతున్న విద్యార్థులు అదే క్యాంపస్ లో ఆయా కోర్సులు పూర్తిచేసేలా నిధులు కేటాయింపు తోపాటు ప్రభుత్వం వీటిపై తప్పకుండా పూర్తి బాధ్యత తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

# అధికారులు బిల్లులు మంజూరు చేయడం లేదు

**తెదేపా సర్పంచ్ ధర్నా**

**త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళల ధర్నా**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అభిరుద్ధి పనులు కోసం మా తెలుగుదేశం ప్రభుత్వం నిధుల మంజూరు చేసున్న చేసిన పనులకు అధికారులు బిల్లులు చెల్లించడం లేదని మలసముద్రం సర్పంచ్ సువర్ణ తెదేపా మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్త రెడ్డి మహిళలు కార్యకర్తలతో కలసి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. వారు తెలిపిన వివరాలు మేరకు 15 ఫైనాన్స్ లో పంచాయతీ అభివృద్ధి పనులకు నిధులు రావడం జరిగిందని గతంలో బులిడివాడ్లపల్లి మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు కలెక్టర్ ఫిర్యాదు చేయగా జరిగింది. వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలనీ అయన ఆదేశించడం తో యాపిడిఓ కమలబయి రోడ్డు కు మట్టి వేసి మరమ్మతులు చేయాలనీ సర్పంచ్ కు తెలిపారని ఏ నిధులు క్రింద బిల్లులు ఇస్తారో తెలపాలని ఆమెను కోరగా పంచాయతీ నిధులు క్రింద బిల్లులు ఇస్తామమని తెలపడంతో రూ.2లక్షలు వెచ్చించి రోడ్డు పని పూర్తి చేశామని వారు తెలిపారు. పనులు పూర్తి చేసిన నాటి నుండి బిల్లులు ఇవ్వాలని అధికారులను కోరుచున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు వున్నప్పటికి ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలన్న ఉదేశంతో అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. అంతే గాక పంచాయతీలో పలు గ్రామాలలో వారం రోజులు క్రితం మంచి నీటి మోటార్లు కాలిపోయి నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదని పంచాయతీ మహిళలు సర్పంచ్ తో కలసి ధర్నా చేశారు. యంపిడిఓ వ్యతిరేకం నినాదాలు చేశారు. వెంటనే మోటార్లకు మరమ్మత్తులు చేసి నీటి సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. నిధులు నిలుపుదల పై మంత్రి సవితమ్మ యంపి పార్థసారథి దృష్టికి తీసుకొని వెళ్ళమని సమస్య పరిష్కారం చేయపోతే పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ ఐటి శాఖ మంత్రి లోకేష్ దృష్టి కూడా తీసుకొని పోతామని ఆమె హెచ్చరించారు. దీనిపై యంపిడిఓ కమల బాయి స్పందిస్తూ సిబ్బంది కొరత వల్ల సకాలంలో బిల్లులు చెల్లించలేకపోయామని త్వరలో చెల్లిస్తామన్నారు.

# సి.సి. రోడ్ల నాణ్యతలో రాజీ పడొద్దు..

**పోలేపల్లిలో సి.సి. రోడ్ల నాణ్యతను పరిశీలించిన ఎంపీడీవో**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పోలేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సి.సి. రోడ్లను గురు వారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రోడ్ల నిర్మాణ నాణ్యతను తనిఖీ చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతలో రాజీ పడవద్దు అని వారికి సూచించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులతో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఇంజనీర్ ఆనంద్, స్థానిక టిడిపి నాయకులు ప్రభాకర్ చౌదరి ,దాదు ,చిన్నరాయుడు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఘన సన్మానం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఇటీవల జిల్లా కోర్టు కు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులు అయిన సీనియర్ న్యాయవాది గోపాలకృష్ణ పెనుకొండ కోర్టుకు తమ విధి నిర్వహణ భాగంగా సందర్శించిన వేల పెనుకొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాల్మీకి శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ లక్ష్మి నారాయణ వైస్ ప్రెసిడెంట్ కురుబ అశ్వర్త, మాజీ అధ్యక్షులు నాగరాజు, ఇతర న్యాయవాదులు జావేద్, నాగిరెడ్డి, రవి, గుండాచారి, సుబ్బు, నాగేంద్ర తదితరాలు పాల్గొన్నారు.

# కూలీల నుంచి చిన్న వ్యాపార కార్మికుల వరకు అందరికీ రక్షణ

**-ఈ శ్రమ్ పథకం పై హరీష్ బాబు**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని టెక్స్టైల్స్ దుకాణాల్లో పనిచేస్తున్న కార్మికులతో పాటు అసంఘటిత రంగానికి చెందిన వివిధ వృత్తుల్లో శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ కార్డులను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. దేశంలోని అసంఘటిత రంగ కార్మికుల జీవన భద్రత, ఆర్థిక రక్షణ మరియు భవిష్యత్ సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి దూరదృష్టి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ శ్రమ పథకం కార్మికుల జీవితాల్లో కీలక మార్పు తీసుకొస్తుందని తెలిపారు. ఈ కార్డు కేవలం టెక్స్టైల్స్ షాపుల్లో పనిచేసే కార్మికులకే కాకుండా కూలీలు, రైతు కార్మికులు, ఆటో డ్రైవర్లు, నిర్మాణ కార్మికులు, హోటల్ మరియు షాపు వర్కర్లు, గృహ సేవకులు, చిన్న వ్యాపారాల్లో పనిచేసే కార్మికులు సహా అన్ని అసంఘటిత రంగాలకు చెందిన శ్రామికులకు ఎంతో ఉపయోగకరమని ఆయన వివరించారు. సమాజ అభివృద్ధికి తమ కష్టంతో తోడ్పడుతున్న ఈ వర్గాల కార్మికులకు ఇప్పటి వరకు సరైన భద్రత, గుర్తింపు లేకపోయిన పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం మార్చిందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి శ్రామికుడికి భద్రత -- ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణ అనే లక్ష్యంతో పనిచేస్తోందని, దేశ అభివృద్ధికి వెన్నెముకగా నిలిచే అసంఘటిత కార్మికుల సంక్షేమమే నిజమైన సమగ్ర అభివృద్ధి అని హరీష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపారుల సంఘం ప్రెసిడెంట్ వెంకటేష్, సలీం భాష, శేషాద్రి బీ.ఏం భాష, గుండ్లపల్లి ధనుంజయ, మురళి, సుధాకర్, వస్త్ర వ్యాపారుల సంఘం సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పూలకుంటలో చోరీ



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం పూలకుంటలో దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రాజమ్మ, హనుమంతు దంపతులు రాయదుర్గంలో వ్యాపారం నిమిత్తం బుధవారం రాత్రి అక్కడే ఉండిపోయారు. ఇది గమనించిన దొంగలు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని రూ. 25 వేల నగదుతో పాటు రెండు లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## తాడిమర్రిలో

# ఆర్ఎంపీ క్లినిక్‌ల తనిఖీ



**తాడిమర్రి మేజర్ న్యూస్ ;** మండల కేంద్రంలో నిర్వహణలో ఉన్న ఆర్ఎంపీ క్లినిక్‌లపై ఆరోగ్య శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ చంద్ర నాయక్ , డా. హరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలలో గ్రామంలోని పలు ఆర్ఎంపీ క్లినిక్‌లను సందర్శించి అవసరమైన పత్రాలు, అనుమతులు పరిశీలించారు. అందులో 4 క్లినిక్‌లపై మెమోలు ఇచ్చారు .ఈ సందర్భంగా అధికారులు ఆర్ఎంపీ వైద్యులకు కీలక సూచనలు చేశారు. ప్రతి ఆర్ఎంపీ తప్పనిసరిగా అవసరమైన అర్హతలు కలిగిన సర్టిఫికెట్లు కలిగి ఉండాలని, వాటిని క్లినిక్‌లో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. అలాగే జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారుల కార్యాలయం నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్లినిక్‌లను మూసివేసే చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు. గ్రామ ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి హెచ్ ఎస్ రామ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది జానకి రామ్ పాల్గొని తనిఖీలలో సహకరించారు. ఆరోగ్య శాఖ చేపట్టిన ఈ చర్యలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి

# వైయస్సార్సీపి అనుబంధ కమిటీల సమావేశం.



**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప నాయకత్వంలో మడకశిర మండల పరిశీలకులు రవిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక పట్టణ పరిధిలో ఉన్న మెట్టు బండ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద అనుబంధ కమిటీల నియామకంలో భాగంగా నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 18, 19, 20 వార్డులకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలకు వార్డ్ కమిటీల యొక్క ప్రాధాన్యతను వివరించి కమిటీ నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల పరిశీలకులు రవిశేఖర్ రెడ్డి నాయకులకు సూచించారు.. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది అశ్వాత్త నారాయణ , మాజీ చైర్మెన్ జయరాజు, మాజీ కౌన్సిలర్ ఆన్సర్ ఖాన్, పట్టణ ఉపాధ్యక్షుడు మధు, వార్డు అధ్యక్షులు మారుతి, వెంకటేశులు, నాయకులు ప్రసాద్, మల్లప్ప, గోవిందప్ప దేవరాజప్ప, రంగదామా, జగన్నాథ్, రాకేష్ పవన్ కళ్యాణ్, మాలేగౌడ్, రంగనాథ్ కోరప్ప, దేవన్న,డిఎన్ మారుతి, నారాణి వసంత్ కుమార్, తిప్పన్న, చౌదరెడ్డి, రమేష్, కిష్టప్ప,నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీని బలోపేతం చేద్దాం

**--వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్**



**అమరాపురం మేజర్ న్యూస్** మండల పరిధిలోని వలస గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. దీనికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వగేష్, మండల పరిశీలకులు టి శ్రీరాములు, ఎంపీపీ ఈరన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో పార్టీ పవల్ బలంగా గ్రామ కమిటీలు, పంచాయతీ కమిటీలు, మండల కమిటీలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే వలస పంచాయతీలో పంచాయతీ కమిటీని, అనుబంధ కమిటీలను ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కూడా కృషి చేయాలని తెలియజేశారు. 2029 సార్వత్రిక ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యే వరకు ప్రతి ఒక్కరు కూడా సైనికులై పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ సర్పంచ్ హితేంద్ర, పరిశీలకులు కామరాజు, వైఎస్ఆర్సిపి పంచాయతీ కన్వీనర్ నాగేంద్రప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, నరసింహమూర్తి, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ విధానంపై

# సిఐటియు సమ్మె




**మడకశిర, మేజర్ న్యూస్:** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ తరపున అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, ఆశ వర్కర్లు గురువారం స్థానిక పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుండి రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ ని నిర్వహించి మానవాహారంగా ఏర్పడ్డారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమం లో సిఐటియు సభ్యులుయోగానంద మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి ఆశాన వర్కర్లను కనీస సౌకర్యాలు ఇవ్వక వారి గ్రాజివిటీ మరియు పర్మనెంట్ విధానాలను పాటించడం లేదన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం24,800 రూపాయలు మరియు హెల్పర్లకు 20,300 రూపాయలు ఆదేశాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని వాళ్లకి కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నదన్నారు. అదేవిధంగా వారికి పర్మినెంట్ మరియు గ్రాడ్యుటీ విషయంలో కూడా తీరా అన్యాయం చేస్తున్నది అందుకు ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని వారికి సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు మంజూరు చేయాలన్నారు.. అదేవిధంగా కేంద్రం ప్రకటించిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని అదే విధంగా 8 గంటల పని దినాన్ని అమలుపరచాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలన్నారు. రైతుకు గిట్టుబాటు ధర వెంటనే చట్టబద్ధంగా అమలు పరచాలని,. విద్యుత్ సవరణ బిల్లు విత్తన సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. కార్పొరేట్ల ఒత్తిడితో లేబర్ కోడ్స్ ను అమల్లోకి తెచ్చి కార్మికుల రక్తాన్ని ఫీల్చేస్తున్నారన్నారు.. ఒకే వేతనం ఒకే దేశం పేరుతో కనీస వేతనం 178 రూపాయల ప్రకారం వేతనాలు పెరగకపోగా తగ్గాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోతే కార్మిక హక్కుల్ని కాలు రాస్తుంటే కార్మికుల ఊరికే ఉండరన్నారు. అందుకు ఇప్పటికైనా లేబర్ కోర్సులను రద్దు చేస్తూ ఉన్న 29 లేబర్ చట్టాలను పునరుద్ధరించాలని అదేవిధంగా కనీస వేతనం అమలుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో.సిఐటియు జిల్లా కార్యదర్శి సాంబ,. జిల్లా కమిటీ సభ్యులు శ్రీదేవమ్మా, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, కే ఏ రామాంజనేయులు, మరియు మున్సిపల్ వర్కర్ యూనియన్ మల్లేశప్ప, రంగనాథప్ప, గుడిబండప్ప, అమాలి సంఘం గంగాధరప్ప, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## క్యాబ్ బుకింగ్ తరహాలో

# డ్రోన్ సేవలు..

### వ్యవసాయ అధికారి



**ఎన్.పికుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని వెలిచెలమల గ్రామంలో మండల వ్యవసాయఅధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు పి. వేణుగోపాల్ పొలంలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా నీటి యాజమాన్యం, పురుగు మందులు, ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించిన తర్వాత కిసాన్ డ్రోన్ ఊబరైజేషన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఊబరైజేషన్ లో భాగంగా రైతులు ఓలా, ఉబర్, రాపిడో మాదిరిగా వ్యవసాయంలో కిసాన్ డ్రోన్స్, ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు కూడా ఆన్లైన్లో బుక్ చేసుకుని వారికి తగిన సమయంలో వాటిని బాడుగకు వాడు కోవచ్చున్నారు. ముఖ్యంగా రైతులు ఊబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ అనే యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని, రైతు పేరు, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, రైతు వివరాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయితే ఓటిపి వస్తుందని, ఓటిపి వచ్చిన తర్వాత లాగిన్ అయితే అక్కడ అందుబాటులో ఉన్న పరికరాలు, వివరాలు కనిపిస్తాయని, ఆ పరికరాలను నమోదు చేసుకున్నట్లయితే సంబంధిత పరికరాలు ఉన్న యజమానికి మెసేజ్ వెళుతుంది. వాళ్లు ఒకే చేసినట్లయితే వీళ్లకు యాక్సెప్ట్ అయినట్లు మెసేజ్ వస్తుందని తెలియజేశారు. వాళ్లు నిర్దేశించిన సమయం ప్రకారం వచ్చి వాళ్ళు చెప్పిన పని డ్రోన్ అయితే స్ప్రేయింగ్ చేయడం, ట్రాక్టర్లు, మిగతా పరికరాలు పొలందున్నటం వంటి పనులు సకా లంలో చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి రైతు సోదరులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కిసాన్ డ్రోన్స్, యంత్ర పరికరాలను వారికి కావలసిన సమయంలో తక్కువ ధరకు బాడుగకు పొంది, పెట్టుబడి తగ్గించుకో వచ్చని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ నాయుడు, రైతు సేవా కేంద్ర సిబ్బంది రాధ, నారాయణస్వామి, రైతులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య నివారణకై

# 29 మోటార్ పంపు సెట్లు ఏర్పాటు



**మడకశిర, మేజర్ న్యూస్:** వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గ ప్రజలు తాగునీటి సమస్య ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రభుత్వంతో మాట్లాడి 29 నూతన మోటర్ పంపుసెట్లను తాగునీటి సమస్యకై ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గం లోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన తాగునీటి కై 200 వందల బోరు బావులను వేయించారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గురువారం స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద 29 మోటర్ పంపుసెట్లను తాగునీటి సమస్య ఉన్న గ్రామాలకు నాయకులు పంపిణీ చేశారు. . ఈకార్యక్రమంలో కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప, కన్వీనర్ నాగరాజు, మారుతీ రెడ్డి, శ్రీనాథ్ నాగేంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నల్లచెరువు పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** నల్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల నిల్వలు, రికార్డులు సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్స, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, శిశువులకు అందిస్తున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఆసుపత్రి పరిసరాల్లో శుభ్రత, పారిశు ధ్యం పరిస్థితులను కూడా పరిశీలించారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిం లంటూ వైద్యాధికారులకు సూచనలు చేశారు. అవసరమైన సదుపాయాలను వెంటనే కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ అకస్మిక తనిఖీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అలేఖ్య, కల్పన, సిబ్బంది ముస్తఫా, జయప్రకాశ్, శంకర, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం పెంచాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు వినతి



**కదిరి, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయిజిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ను గురువారం కదిరి మున్సిపాలిటీలోని కుట్టాగుల్ల ఆర్ఓబి భూసేకరణలో భాగంగా తక్కువ విలువ ప్రకటించారని, ప్రస్తుతం అక్కడఉన్న ధరను బట్టి పరిహారం పెంచాలని హక్కు దారులు కలెక్టర్కు విన్నవించారు. దాదాపు 35 మంది కలెక్టర్కు సమస్యపై విన్నవించినట్లు వారు తెలిపారు. లేఅవుట్లు, ప్లాట్లు కోల్పోతున్ వారందరికీ న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చి నట్లు మల్లెం మోహన, శ్రీనివాసరెడ్డి, అనంత, శివారెడ్డి, అస్లం తదితరులు తెలిపారు.

## 110 మంది వీఆర్ఓలకు పదోన్నతులు

### గ్రేడ్–II నుంచి గ్రేడ్–Iగా ప్రమోషన్ పత్రాల అందజేత



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లా రెవెన్యూ విభాగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జిల్లాలోని 110 మంది గ్రామ రెవెన్యూ అధికారులు (గ్రేడ్–II)లకు గ్రామ రెవెన్యూ అధికారి (గ్రేడ్–I)గా పదోన్నతి పత్రాలు అందజేశారు. జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ ఓ. ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీ సి. విష్ణు చరణ్ చేతుల మీదుగా ప్రమోషన్ పత్రాలు అందించబడినాయి. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, "పదోన్నతులు బాధ్యతలను మరింత పెంచుతాయి. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలి" అని సూచించారు. రెవెన్యూ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించేలా అధికారులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పదోన్నతులు పొందిన అధికారులు తమ సేవలను మరింత సమర్థంగా అందించి లక్ష్యసాధనలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ సహార్, జిల్లా రెవెన్యూ అధికారి మలోల, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, కలెక్టరేట్ పరిపాలనా అధికారి అలెగ్జాండర్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు దివాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు :తహసిల్దార్



**అగళి మేజర్ న్యూస్:** అగళి మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులలో మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ సుబ్బారావు హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వాల్టా చట్టం 2002 ప్రకారం మట్టిని తరలించే ట్రాక్టర్ యజమానులు, జెసిబి యజమానులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వక్క తోటలకు మట్టిని తోలుకునేవారు ముందస్తుగా ఇరిగేషన్ శాఖ వారితో అనుమతి తీసుకోవాలని సూచించారు. కొందరు ఇష్టానుసారంగా చెరువులలో ఎర్రమట్టిని అక్రమంగా కర్ణాటక కు రవా ణ చేస్తున్నారని తమకు ఫిర్యాదులు వస్తున్నాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు.

## ఓడిసిలో ఐఎఫ్టియు నాయకులు నిరసన ర్యాలీ

**ఓడి చెరువు, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఐఎఫ్టియు నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. డివిజన్ నాయకులు శ్రీరాములు, మండల నాయకులు రామునాయుడు, రమణ, స్వచ్ఛ భారత్ కార్మికులు అంజినప్ప, నిర్మల నిర్మలమ్మ, మహిళ నాయకురాళ్లు గంగాదేవి, కమలమ్మ, జయమ్మ, భవన, నిర్మాణ కార్మిక సంఘం ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం జరిగేటటువంటి చట్టాలు తీసుకొచ్చిందని, లేబర్ కోడ్ చట్టాల వల్ల కార్మికులు, వీధుల పడాల్సినటువంటి చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది. సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు నిర్ణయించడానికి అవసరమైన ప్రతిపాది తులను గుర్తించలేదు అదేవిధంగా 8 గంటలకు గతంలో కార్మికులు పనిచేసే వాళ్లు మరి ఈరోజు ఈ కొత్త చట్టాలు వలన కార్మికులకు అదనంగా రెండు గంటలు పని శ్రమ దోపిడీ చేసుకుం టున్నదని, 10 గంటల పని రద్దుచేసి ఎనిమిది గంటలు పని విధానాన్ని కల్పించాలని చెప్పేసి ఐఎఫ్టియూ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు మహిళలు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సాధించాలి : మునిసిపల్ కమిషనర్



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్..** అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో కమిషనర్ ఎం జస్వంత్ రావు శానిటేషన్ ఇన్స్పెక్టర్స్, శానిటేషన్ సెక్రెటరీస్ మేస్త్రీ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో పారిశుధ్య పరిస్థితులు, చెత్త సేకరణ, డోర్ టు డోర్ కలెక్షన్, కాలువల శు భ్రత వాటిని ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా చర్చించారు.ప్రతిరోజు ఉదయాన్నే మస్టర్ వేయు సమయంలోనే 5 నిమిషాల్లో క్లుప్తంగా ఉదయము 5:30 నుంచి 10:30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు వర్కర్లకు కేటాయించిన వార్డులలో విధిగా పనులను నిర్వహిస్తూ నిర్దేశిత సమయం వరకు తప్పనిసరిగా ఉండవలెననీ కార్మికులందరికీ తెలియచేయాలన్నారు శానిటేషన్ సెక్రెటరీస్ మేస్త్రీ లు కూడా ఈ సమయాలలో విధులలో ఉండాలని ఆదేశించారు. డంపర్ బిన్ లలోని చెత్తను సకాలంలో తొలగించాలని వాటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నగరంలో ని ప్రధాన రహదారులన్నీ ప్రతి రోజు నిర్దేశిత సమయం లోపల స్వీపింగ్ జరిగేవిధంగా చూసుకోవాలని ఆదేశించారు. రోడ్డు డివైడర్ల మధ్యలో పిచ్చి మొక్కలు లేకుండా పరిశు భ్రంగా ఉంచాలి. నగరంలో మూడు రోజుల లోపల పారిశుధ్య నిర్వహణ లో మార్పు కనిపించాలని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రతి స్వర్డ వార్డు పరిధిలో శానిటేషన్ సిబ్బంది పనితీరును మెరుగుపరచాలని, చెత్త సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు.డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, కాలువలలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను వెంటనే శుభ్రపరచాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు శానిటేషన్ సెక్రటరీలకు దిశానిర్దేశం చేశారు.పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు మున్సిపల్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందన్నారు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు అందించిన ఏపీ ఎన్జీవోలు



నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల నిరసన

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నేటి అఖిల భారత కార్మికుల సార్వత్రిక సమ్మె కార్యక్రమములో భాగంగా ఎన్ జి ఓ సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయ ర్యాలీ మరియు నిరసన కార్యక్రమములో జరిగిన ర్యాలీ నందు నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కామ్రేడ్ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ అనంతపురం జిల్లా తరుపున పాల్గొని వారి డిమాండ్స్ ను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు నష్ట దాయకమైన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి అని కోరారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఎన్హెచ్ఎం ఉద్యోగులకు హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలి, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు హెచ్ ఆర్ పాలసీ లొ ఉన్న విధంగా వార్షిక ఇంక్రిమెంట్ ను అమలు చేయాలి నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు మ్యూచువల్ మరియు ఐచ్చిక బదిలీలకు అవకాశం అల్పించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమములో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డి, ట్రెసరర్ జయవర్ధన రెడ్డి ఉద్యోగులు మహేష్, శ్రీనివాసులు, ఖాదర్, సూర్యనారాయణ, సుమన్, నాగరాజు, నారాయణ స్వామి, రాజేష్, ప్రశాంత్, జ్యోతి బోసు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఏపీఎన్జీ జీవో రాష్ట్ర నాయకత్వం మరియు ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఏపీ ఎన్జీవో రాష్ట్రఅధ్యక్షులు కామ్రేడ్ విద్యాసాగర్ పిలుపుమేరకు అఖిలభారత సార్వత్రిక సమ్మె నేపథ్యంలో ఏపీఎన్జీ జీవో జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల మాధవ్ ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు లంచ్ అవర్ కార్యక్రమంలో సార్వత్రిక సమ్మెకు పూర్తి సంఘీభావంగా తెలియజేసి ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు కార్మికులు పై వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక చట్టాలను రద్దు చేయడం తగదని, రాష్ట్ర ప్రభుత్వాలు 12వ పిఆర్సి కమిషన్ను వేయాలని, ఈలోపు ఇంటీరియర్ రిలీఫ్ ను ప్రకటించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని కొనసాగించాలని ఉద్యోగులకు రావాల్సినటువంటి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవికుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు, జమీల బేగం, లక్ష్మీనారాయణ, లింగమేష్, దస్తగిరి లక్ష్మీనరసయ్య, వెంకట రాముడు, ప్రవీణ్, నగర అధ్యక్షులు మనోహర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ సిఐటియు నాయకులు ఆర్.వి.నాయుడు, వెంకటనారాయణ, జేఏసీ నాయకులు గౌస్ పీరా,రమేష్ బాబు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ తదితరులు అన్ని ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొని సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడం జరిగినది.



# పండుగల వేళ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి..

-జిల్లా కలెక్టర్.. జిల్లా ఎస్పీ..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** బ్రహ్మోత్సవాలు, జాతరలు, శివరాత్రి వంటి పర్వదినాల్లో భారీగా భక్తులు గుమిగూడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలతో పోలీస్, రెవెన్యూ, ఫైర్, హెల్త్, శానిటేషన్ శాఖల సమన్వయం తో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. అవసరమైన చోట బ్యారికేడింగ్, క్యూ లైన్ మేనేజ్మెంట్, సీసీటీవీ కెమెరాలు, త్రాగునీరు, పారిశుధ్య సదుపాయాలు ఏర్పాటు చేసి తొక్కిసలాటలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాకపోకలకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేసి అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని ఎస్పీ జగదీష్ తెలిపారు.

# అధిక సంఖ్యలో సిజేరియన్ కాన్పులు చేసిన ప్రవేట్ ఆస్పత్రులకు షో కాజ్ నోటీసులు జారీ

డాక్టర్ ఈబీ దేవి.డి ఎం అండ్ హెచ్ ఓ

**అనంతపురం, మేజర్ న్యూస్** అనంతపురం జిల్లాలో అత్యధికంగా సిజేరియన్స్ కాన్పులు చేసినటువంటి ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్స్ కు షోకాస్ నోటీస్ లు జారీ చేసి నట్లు, సదరు ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు ఏ కారణం చేత తమ ఆసుపత్రి నందు అత్యధిక శాతం సిజేరియన్ కాన్పులు చేయవలసి వచ్చిందో వాటికి వివరణ షోకాస్ నోటీస్ అందుకున్న ఆరు రోజుల్లోపు ఇవ్వాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బీ దేవి ఆదేశించారు. భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా యావరేజ్ 49.5% సిజేరియన్ కాన్పులు మించకూడదని డిఎంహెచ్ఓ తెలియజేశారు. సిజేరియన్ కాన్పులు జిల్లా యావరేజ్ 49.5% ఉండగా జిల్లాలో కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు 60 శాతం నుండి 98% వరకు సిజేరియన్ డెలివరీ లు చేయడం జరిగిందని. ఇది మంచి పరిణామం కాదని వెంటనే సిజేరియన్ కాన్పులు తగ్గించి సాధారణ డెలివరీల శాతం పెంచాలని, తప్పని పరిస్థితిలో మాత్రమే సిజేరియన్ కాన్పులు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం సిజేరియన్ కాన్పులు తగ్గించడంలో అనంతపురం జిల్లా నాలుగో స్థానంలో ఉందని ఒక ప్రకటనలో తెలిపారు.

# డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా



**బుక్కపట్నం మేజర్ న్యూస్** జిల్లావ్యాప్తంగా పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించారు. గురువారం పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ సబ్ డివిజన్లోని బుక్కపట్నం మండలంలో సిద్ధారాంపురం, ధూపంపల్లి గ్రామాల పరిధిలోఅటవీ ప్రాంతాల్లో, అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పలు ప్రాంతాలలో ఎస్ఐ లు, సిబ్బందితో కలిసి డ్రోన్ ద్వారా ఆ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేశారు. ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలని నిరసన ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కార్మిక హక్కులకు తీవ్ర విఘాతం కలిగించేలా.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన.. నాలుగు లేబర్ కోడ్లను.. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా.. గురువారం నగరంలో ప్రగతిశీల సమాఖ్య, మాల మహానాడు, అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్, పౌర హక్కుల సంఘం, ప్రజా కళా మండలి, కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక టవర్ క్లాక్ నుండి .. ప్రారంభమైన ర్యాలీ .. సుభాష్ రోడ్డు మీద సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ విగ్రహం వరకు కార్మికులు.. లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మాల మహానాడు బాధ్యులు రామ్మూర్తి, పి కే ఎస్ శ్రీనివాస్ రెడ్డి, పూర్వకల సంగం ఆదినారాయణ, అడ్వకేట్ హరిత, ప్రజా కళా మండలి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, పీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండ రెడ్డి మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను.. హరించేందుకు.. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేందుకు.. మోడీ ప్రభుత్వం కార్మికులపై కక్షగట్టి నాలుగు లేబర్ కోడ్లకు కుదించిందని ధ్వజమెత్తారు. గతంలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా.. రైతు లే విధంగా పోరాటాలు చేశారు.. ఆస్ఫూర్తితో.. కార్మిక వ్యతిరేక చట్టాల రద్దుకు.. కార్మిక సంఘాలు పోరాడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జల్లు ఓబుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, టీకేఎస్ బాధ్యుడు ఆల్ శ్రీనివాసులు, మహిళా కార్మికులు భాగ్యమ్మ, శేషు, నరేష్ రెడ్డి, చాకలి లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అనంతలో సార్వత్రిక సమ్మె విజయవంతం









**- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో..**
**నగరంలో వేలాది మంది కార్మికుల భారీ నిరసన ర్యాలీ**
**- లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే..**
**కార్మిక వర్గ సత్తా.. కేంద్ర ప్రభుత్వానికి చూపిస్తాం**
**- కార్మిక, రాజకీయ, అనుబంధ సంఘాల నాయకులు హెచ్చరిక**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని.. డిమాండ్ చేస్తూ.. అనంతపురం జిల్లా కేంద్రంలో.. గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతంగా ముగిసింది. తొలుత వేరువేరుగా ఏఐటియుసి, సిఐటియు ఐఎఫ్టియు, ఏఐఎఫ్టియున్యూ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున హాజరై లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని నినాదాలతో హోరెత్తించారు. అనంతరం టవర్ క్లాక్ వద్ద.. కార్మిక సంఘాలన్నీ కలిసి.. పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్‌వి.నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు సిపిఐ రాష్ట్ర నాయకులు డి.జగదీష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, వైఎస్ఆర్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, నగర మేయర్ వసీం, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటనారాయణ, ముత్తుజా, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలు పునరుద్ధరించాలని, విబిజిరాంజి పథకాన్ని రద్దు చేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫైల్స్ అంశంలో అనేక విస్తుపోయే ఆరోపనలు ఎదురౌతున్నాయని, ఫైల్స్ ఘటనకు భయపడి అమెరికాతో ఏకపక్ష ఒప్పందాలు కుదుర్చుకుని దేశాన్ని తాకట్టుపెడుతున్నారంటూ మండిపడ్డారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తీసుకురావడం కార్మికులను తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. అనేక హక్కులను లేబర్ కోడ్‌లు హరిస్తాయని తెలిపారు. మోదీ అమలు చేయాలని ప్రకటిస్తానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన చట్టాలను అమలు చేయడం దుర్మార్గంగా ఉందన్నారు. 10 గంటల పని వేళలు, లేబర్ కోడ్‌లు ఇలా మోదికి మోకరిల్లు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడం సరికాదన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విధానాలు మార్చుకోవాలన్నారు. కార్మికులు, కర్షకులు, ప్రజలు తలుచుకుంటే అధికారాన్ని దూరం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు సీ. జాఫర్, వైఎస్ఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైఎస్ఆర్‌సిపి నగర అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, నగర నాయకులు చిరంజీవి, కృష్ణుడు, ఇన్‌సాఫ్ నాయకులు జాఫర్, రైతు సంఘం కార్యదర్శి మల్లికార్జున, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు తిరుమలేష్, రమణరాజు చంద్రమౌళి పాల్గొన్నారు.



# బడ్జెట్లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**స్కూల్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యంవి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ బలోపేతం లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం చేపట్టిన "మన బడి మన భవిష్యత్తు" కార్యక్రమంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని పాఠశాలల మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అలాగే అసెంబ్లీలో పిఆర్సీ కమిషన్ నియామకంపై తక్షణ ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే 30% మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా పెండింగ్ లో వున్న నాలుగు డిఎ లను వెంటనే చెల్లించాలని కోరారు. మూడు సంవత్సరాలుగా పెండింగ్లో వున్న సరెండర్ లీవ్ బిల్లులు మరియు ఇతర పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. 2018, 2019 సంవత్సరాల డిఎ బకాయిలు కొంతమందికి మాత్రమే చెల్లించారని మిగిలిన వారికి కూడా చెల్లించాలని, వివిధ కారణాలతో డిఎ అరియర్ బిల్లులు సబ్మిట్ చేయని వారికి మరియు ఖజానా కార్యాలయం వారు తిరస్కరించిన డిఎ అరియర్ బిల్లులు రీ సబ్మిషన్ చేయుటకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించి అందరికీ న్యాయం చేయాలన్నారు. పిఆర్సీ విషయంలో ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరుబాట తప్పదని జిల్లా నాయకులు ప్రదీప్ కుమార్, విశ్వమోహన్ రెడ్డి, శంకర, జి.శ్రీనివాసులు, సౌజన్య, కృష్ణా నాయక్, కె.మారుతి, కిష్టప్ప, రుద్రేష్ తదితరులు హెచ్చరించారు.

## గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం...

**-తెలుగు యువత బ్రహ్మ**



**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామ స్వరాజ్యం రావాలంటే ముందుగా మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి" అన్న నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆ ప్రాంత అభివృద్ధిలో మరో ముందడుగు ?గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని రామగిరి మండల తెలుగు యువత బ్రహ్మ పేర్కొన్నారు.రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో, తెలుగు యువత నాయకుడు పరిటాల శ్రీరామ్ ప్రోత్సాహంతో మండలంలోని కలికివాండ్లపల్లి గ్రామంలో గురువారం సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ పనులు వేగవంతం అయ్యాయి.?కల్కివాండ్లపల్లిలో రాకపోకల ఇబ్బందులను తొలగించేందుకు నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.?సీసీ రోడ్ల నిర్మాణం వల్ల వర్షాకాలంలో బురద సమస్యలు తొలగి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుతాయి. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, పోతులయ్య, రమేష్ నారాయణస్వామి మాధవరెడ్డి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు ఈ భూమి పూజ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన నసనకోట..



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం గురువారం నసనకోట శివ నామస్మరణతో మారుమ్రోగింది. గురువారం నసనకోట శివాలయంలో శివ మాలదారులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. శివ మాలదారులు ఆ పరమశివున్ని కీర్తిస్తూ భజనలు చేశారు. అనంతరం వారికి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. పవిత్రమైన మాఘమాసంలో శివ మాలద్ధరించడం చాలా ఆనందదాయకమని శివమాలదారులు పేర్కొన్నారు. పరమశివుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, ఈ ప్రాంతం పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని వారు ఆకాంక్షించారు. ఇరుముడిని ధరించి శ్రీశైలం కు శివమాలదారులు పరనమయ్యారు.

## నూతన గృహప్రవేశానికి మాజీ సర్పంచ్ గంగాధర్‌ని ఆహ్వానించిన బేల్దారి నాగరాజ్



రామగిరి మేజర్ న్యూస్ మండల పరిధిలోని పేరూరు గ్రామంలో బేల్దారి నాగరాజు గృహప్రవేశానికి మాజీ సర్పంచ్ అయిన గంగాధర్ ని ఆహ్వానించి వారి స్వగృహం రిబ్బన్ కటింగ్ చేయించారు వారి బంధువులు బంధుమిత్రులు ప్రత్యేకంగా ఆహ్వానించిన దూకు మాజీ సర్పంచ్ గంగాధర్ బేల్దారి నాగరాజ్ వారి నూతన గృహ ప్రవేశానికి హాజరై వారిని వారి కుటుంబాన్ని ఆశీర్వదించి ఎల్లవేళలా దేవుడు మిమ్మల్ని చల్లగా చూడాలని ఈ కార్యక్రమంలో వారి బంధువులు బంధుమిత్రులు అందరూ పాల్గొని ఓబులమ్మ నాగరాజును ఆశీర్వదించారు

## హోన్నూరు దర్గాలో భక్తుల సందడి



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ మండలం దర్గా హోన్నూర్ గ్రామంలో వెలిసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం దర్గాలో గురువారం భక్తులు సందడి ఏర్పడింది. జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి మొక్కుబడులను తీర్చుకున్నారు. ప్రతి గురువారం భక్తులు దర్గాకు వచ్చి సమాధి వద్ద పూలమాలవేసి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. రాత్రికి అక్కడే నిద్రపోయి వారి కోరికలు తీర్చుకుంటున్నారు.

## నడిరోడ్డుకు ఎక్కిన కార్మికులు




**నార్పల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సిఐటియు, కెవిపిఎస్, అంగన్వాడి, ఆశ, చేనేత, వ్యవసాయ కార్మిక, పారిశుద్ధ్య, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా ప్రవేశపెడుతున్న వాటిని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.స్థానిక పంచాయతీ కార్యాలయం,ఉద్యమ కారులు గూగూడు రోడ్డు మీదగా ర్యాలీ నిర్వహించి, గాంధీ సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, బాల రంగయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు, కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రైవేటీకరణ వ్యతిరేకం ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు చేతిలో కీలుబొమ్మగా మరి కార్మికులు, రైతుల హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని భారీ ర్యాలీ

**గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలో జాతీయ కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యమని ఇచ్చిన పిలుపుమేరకు ఐఎఫ్టియు, ఏఐటీయూసీ , వైయస్సార్ సిపి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ సర్కిల్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సురేష్, ఐఎఫ్టియు కార్యదర్శి రామ్ దాస్ వహించినారు. ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్, రఘునాథ్ రెడ్డి, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, మహేష్, ఈశ్వరయ్య, వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి ద్యామ్ వలి, బాబురావు తదితరులు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తన 12 సంవత్సరాల పరిపాలనలో కార్మిక హక్కులు సౌకర్యాల మీద ఉక్కు పాదాన్ని మోపి కార్మికులు 150 సంవత్సరాలు క్రితం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని రావడంతో కార్మికుల హక్కులు నిర్వీర్యం కావడం జరుగుతున్నదనీ, వీటిని వ్యతిరేకిస్తూ గత ఆరు సంవత్సరాలుగా కార్మికులు వివిధ పోరాట రూపాలు సమ్మెలు చేయడం జరుగుతున్నదనీ తెలిపారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లలో కార్మికులు యూనియన్ పెట్టుకుంటే హక్కు యాజమాన్యాల దయ దక్షిణ్యాల మీద ఆధారపడి ఉండడం, పాత చట్టాలలో పది మంది పనిచేసే కార్మికులు ఉంటే ఈఎస్ఐ , 20 మంది కార్మికులు ఉంటే పిఎఫ్ వచ్చే పరిస్థితి ఉన్నదనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అడుగంటి పోతున్న భూగర్భ జలాలు, అష్ట కష్టాల్లో రైతులు



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** వెనకబడిన కళ్యాణదుర్గం ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. వరుస ఎండల దెబ్బకు బోర్లు ఎండిపోవడం, చెరువుల కాళీ కావడం, సాగునీరు అందక పంటలు వాడిపోవడం సాధారణ దృశ్యాలుగా మారాయి. ఒకప్పుడు 200-300 అడుగులకే నీరు లభించేది, ఇప్పుడు 800 -1000 అడుగులు వేసినా కూడా బోరుబావులలో నీరు అందని ద్రాక్ష లాగా మారింది. వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు బోర్లే ఆధారం, కానీ ప్రతిసారి కొత్త బోరు త్రవ్వించిన నీరు దొరకపోవడంతో లక్ష రూపాయల అప్పులు చేస్తున్నారు రైతులు, ప్రైవేట్ ఫైనాన్స్ అప్పులు, అధిక వడ్డీలు రైతులపై మరింత భారం పెంచుతున్నాయి. నీరు రాక పంటలు ఎండిపోతే పెట్టుబడి అంత వృథా అవుతుంది.



బోరు వేస్తే నీరు రావడం లేదు, పంట వేస్తే వర్షం రావడం లేదు, అప్పు మాత్రం పెరుగుతూనే ఉందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు కాపాడకపోతే భవిష్యత్తులో తాగునీటి సమస్య మరింత తీవ్రమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం రైతులకు భూగర్భ జలాల స్థితిగతులపై పారదర్శకత సమాచారం అందించాల్సిన అవసరం ఉందని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భూగర్భ జలాల సంరక్షణపై సమగ్ర కార్యాచరణ లేకపోతే, రైతాంగం మాత్రమే కాదు గ్రామీణ జీవన విధానమే సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## మోదీ క్షమాపణ చెప్పేవరకు పోరాటం చేస్తాం

సమ్మెలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి మల్లికార్జున

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నల్లచట్టాల విషయంలో రైతులకు ఏ రకంగా అయితే ప్రధాన మంత్రి మోడి క్షమాపణ చెప్పాడో, నాలుగు కోడ్ల జీఓను రద్దు చేసుకుని, కార్మికులకు కూడా ప్రధాని మోడి క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ , నిరసన చేపట్టారు. సీఐటీయూ అనుబంధ రంగాలైన అంగన్ వాడీ, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, శ్రీరామిరెడ్డి వాటర్ వర్క్స్ తదితర రంగాల కార్మికులతో కలిసి స్థానిక వినాయక సర్కిల్ నుండి లక్ష్మీబజార్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాలో సీఐటీయూ సీనియర్ నాయకులు నాగరాజు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడారు. కార్పొరేటర్లకు ఊడిగం చేసే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా నోరు విప్పి మాట్లాడకుండా కార్మికులకు తీరని అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, డీ.హీరేహాళ్ మండల సీపీఎం కార్యదర్శి లోకేష్, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మేరీ, గోవిందమ్మ, రాధ, మున్సిపల్ యూనియన్ నాయకులు రాము, ఆదిలక్ష్మి, వన్నూరమ్మ, సుశీలమ్మ, తిప్పేస్వామి, మల్లేష్, సీపీఎం నాయకులు మధు, తిమ్మరాజు, రమేష్, రవిబాబు మరియు ఎస్ఎఫ్ఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌విఐటి కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హంపాపురం వద్ద ఉన్న ఎస్ వి ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల యాజమాన్యం ఎన్ సి సి యూనిట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా సేవా దృక్పథంతో వందమంది విద్యార్థులు వచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల యాజమాన్యం రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలు అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానంతో ప్రాణదాతలు కండి అని విద్యార్థులకు వారు సూచించారు ప్రతి ఒక్క విద్యార్థి సమాజంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు




# నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలి

మోదీ కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను నివసిస్తూ సార్వత్రిక సమ్మె.. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల తోపాటు మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తక్షణం రద్దు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణం టీ సర్కిల్ లో జరిగిన ర్యాలీ, నిరసన కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని రావడం దుర్మార్గమన్నారు. అమెరికాతో చేసుకున్న ఒప్పందం దేశంలోని రైతులకు శాపంగా మారిందని దానిని తక్షణం రద్దు చేయాలన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గాంధీ పేరు తొలగించడం సిగ్గుచేటు అన్నారు. పాత చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ బిల్లు 2025ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చడం దుర్మార్గమని, అన్ని రంగాలలో 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం మండల కార్యదర్శి లు నాగరాజు నాయక్, ఆంజనేయులు ఏఐటియుసి నాయకులు బుడేన్, సల్లపుద్దిన్, రఘువీర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు, వెంకటేశులు ఆటో యూనియన్ నాయకులు రియాజ్. వీధి విక్రయ సంఘం నాయకులు తిమ్మప్ప, సునీల్, శీనా ఏఐటియుసి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలు



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళిలో మండల కన్వీనర్ లోకేష్ ఆధ్వర్యంలో గురువారం సి డబ్ల్యు సి మెంబర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి 69వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు అందరికి పంచిపెట్టారు. అనంతరం కన్వీనర్ లోకేష్ మాట్లాడుతూ మడకశిర తాలూకా ఆణిముత్యము నీలకంఠాపురం రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన వ్యక్తి రఘువీరారెడ్డి అన్నారు. భగవంతుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అదేవిధంగా ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లోకేష్ బీటీ వన్నేష్, లేత్ రంగనాథ్, చిక్కన్న, చెన్నప్ప గౌడ, రంగ శ్యామప్ప, హ ళ్లికర శివన్న, మాజీ సర్పంచ్ లు చిక్క వన్నప్ప, రాజన్న, నరసింహయ్య, నాయకులు దేవరాజు, కావెల్లప్ప, నాగరాజు, సోషల్ మీడియా భీమరాజు, శివన్న, కాంతరాజు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మడివాళ మాచిదేవర జయంతోత్సవం



**కుందుర్పి మేజర్ న్యూస్:** పరిధిలోని నిజవల్లి గ్రామంలో గురువారం ఘనంగా మడివాల మాచిదేవర జయంతోత్సవం రజక కులస్తులు, శ్రీ మడివాల మాచిదేవర సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక రాష్ట్రం నుంచి శ్రీ సద్గురు బసవ మార్చిదేవప్రభు స్వామీజీ, అనంతపురం స్పెషల్ మెజిస్ట్రేట్ జడ్జ్ శివ శంకర్ హాజరయ్యారు. కార్యక్రమంలో స్వామి వారిని పూర్ణ కుంభాలతో వెండి రథంపై ఊరేగింపు చేశారు. అనంతరం సభా వేదికలలో స్వామీజీ తమ కుల బాంధవుల యొక్క కీర్తి ప్రతిష్టలను గూర్చి తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జ్ శివశంకర్ మాట్లాడుతూ భక్తి అంటే కేవలం పూజలే కాదు, కష్టపడే చేతులే నిజమైన ఆరాధన అని ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత మహనీయుడు మడివాలి మాచుప్రభూ,లింగాయుత సంప్రదాయంలో అత్యంత ప్రతిభావంతమైన శరణులతో ఒకరైన ఆయన సమాజంలో సమానతలకు ఎదురునిలిచి సమానత్వం అనే సందేశాన్ని ప్రజల్లో నాటారు. సాధారణ వృత్తిలో జీవిస్తూ తన పని పరమేశ్వర సేవగా భావించిన మాచు ప్రభు జీవితం శ్రమజీవులకు ఆత్మగౌరవం నేర్పిన ప్రేరణత్మక కథగా నిలిచింది. చేతిపరిని తక్కువగా చూపే సమాజానికి ఆయన ఇచ్చిన సమాధానం శ్రమయే శివసేవ అన్న గొప్ప సందేశం, సమాజంలో కుల, వర్గ వివక్షలు చూపే కాలం లో మాచి ప్రభువు చూపిన మార్గం సమానత్వం విప్లవానికి నాంది పలికింది. మానవ తత్వమే మతం, సేవే సత్య అన్న ఆలోచనలు ఆయన తన జీవన విధానంలో చాటారు. భక్తి అంటే అంతర్గత పవిత్రత, సేవాంటే సమాజానికి అంకితభావం అని ఆయన భోదనలు చెబుతాయి. మాచు ప్రభు లక్షణాలు సాదాసీదాపదాలను నూతన తాత్వికతను కలిగి ఉంటాయి. మనిషి దైవత్వం ఉందని అహంకారాన్ని విడిచి వినయంత జీవించాలని ఆయన సందేశం ఆయన బోధనాల సారాంశం అని ఈ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ టీచర్ ఆర్. బసవరాజు, ఉపాధ్యాయులు హనుమంత రాయుడు, నవీన్ విద్యుత్ శాఖ రెవెన్యూ క్యాషియర్ తేజ, మాచు దేవర సేవా సంఘం సభ్యులు లింగప్ప, రఘు, బాలు, కాంత రాజ్, నాగరాజు, దిలీప్, మాచిదేవర కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

## ప్రిన్సిపాల్ ఎం,తిరుపతయ్య

**మడకశిర రూరల్ న్యూస్:** మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ,(ఎం జె పి ఏ పిబి సిడబ్ల్యూఆర్ఈఐఎస్,)ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపల్ ఎం,తిరుపతయ్య గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా..ప్రిన్సిపల్ ఎం,తిరుపతయ్య మాట్లాడుతూ..సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో 2026-27 ప్రవేశాలకు గాను అర్హులైన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మరియు ఇతర వర్గాలకు చెందిన విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నామని మరియు మా కళాశాల నందు నాలుగు గ్రూపులు,ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం బైపీసీ, ఇంగ్లీష్ మీడియం సిఇసి,ఇంగ్లీష్ మీడియం ఎంఈసి,ఇంగ్లీష్ మీడియం.లు కలవు.ప్రవేశం పొందే తరగతులు జూనియర్ ఇంటర్మీడియట్,ఇంగ్లీష్ మీడియం పైన తెలిపిన గ్రూప్ లకు,దరఖాస్తు తేదీల గడువు 04.02.2026 నుండి04.03.2026 వరకు పరీక్ష తేదీ19.04.2026.ఆసక్తిగల విద్యార్థులు పైన పేర్కొన్న గడువు తేదీల లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం వెబ్సైట్ను లేదా జిల్లా సమన్వయకర్తలను సందర్శించవచ్చు.



## జాతీయ సమ్మెకు వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ సంఘీభావం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు గురువారం చేపట్టిన జాతీయ సమ్మెకు సంఘీభావంగా వై.యస్.ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి టవర్ క్లాక్ వద్ద కార్మిక సంఘాలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన విధానాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ కేంద్రం ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి, నాయకులు చింతా సోమశేఖర్ రెడ్డి, రమేష్ గౌడ్, పెన్నోబులేష్, కొర్రపాడు హుసేన్ పీరా, వెన్నం శివారెడ్డి, ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, సైఫుల్లా బేగ్, నరసింహులు, చింతకుంట మధు, మల్లెల వేణు, నాగార్జున రెడ్డి, రత్నమయ్య, టీవీ టవర్ నగేష్,పురుషోత్తం రెడ్డి, రామాంజులరెడ్డి, వినిత్, శ్రీనివాసులు, శేఖర్, రఫీ, ముక్తియార్, అశోక్, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు సంపంగి రామాంజనేయులు, ప్రకాష్, కోటిరెడ్డి, రామంజి రాయల్, అనిల్ కుమార్ గౌడ్ , వెంకట్ రెడ్డి, ఖాజా, కాకర్ల శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రం, చెల్లికేరా నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా జరిగిన ఎర్రిస్వామి, మంజుల వివాహ మహోత్సవానికి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్, మండల ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, కళ్యాణదుర్గం కన్వీనర్ గోళ్ళ సూరి, బ్రహ్మసముద్రం మండల అబ్జర్వర్ బోయ గణేష్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఏపీ హంస అసోసియేషన్ క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఏపీ హంస అనంతపురం జిల్లా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆవిష్కరణ జరిగింది. జిల్లా అధ్యక్షు డు ఎండి షఫీ అధ్యక్షతలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో మీరు ప్రజల కు చేస్తున్న సర్వీస్ బాగున్నాయి , అందరూ వారికి కేటాయించిన విధులు ను ప్రజలకు సకాలం లో వైద్యం అందేలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోకిల చాముండేశ్వరి జిల్లా కార్యదర్శి సంగ వేణుగోపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ పి. లక్ష్మి , జిల్లా ఉప అధ్యక్షులు ఏ. రవీంద్ర ,జి సుజాత,అరుణ కుమారి , నాగలక్ష్మి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి డి. మహేంద్ర బాబు, సంయుక్త కార్యదర్శి ఎ.వాణి నాయుడు,, సిటీ అధ్యక్షడు కె.కుల్లాయ్ బాబు, సిటీ కార్యదర్శి పి. భక్తర్ వలీఖాన్, సిటీ కోశాధికారి బి. ఎల్లప్ప, సంయుక్త కార్యదర్శి కె. సుదర్శన్ రెడ్డి, సిటీ ఆర్గనైజషన్ అధ్యక్షులుడు యస్. లోకేశ్వర్ రెడ్డి , ఉపాధ్యక్షులుపి. నాగలక్ష్మి కె. గిరిదర్ రెడ్డి , సిటీ ఉప అధ్యక్షుడు కె. రామాంజినేయులు,కె. అంజనమ్మ, ఉరవకొండ తాలూకా నుంచి ఉప అధ్యక్షుడు ఉరవకొండ సి. శ్రీనివాసులు, రాధిక, సుజాత, శింగనమల తాలూకా అధ్యక్షుడు నల్లప్ప, గుత్తి తాలూకా నుంచి ప్రసన్న, కణేకల్ తాలూకా అధ్యక్షురాలు శ్రీమతి రత్నా కుమారి, మరియు సంయుక్త కార్యదర్శి వ రమేశ్ బాబు తాడిపత్రి తాలూకా నుంచి అధ్యక్షురాలు సుస్మిత ,కార్యదర్శి కిరణ్కుమార్ జిల్లా వ ఎ సభ్యులు విజయ్ కుమార్, నాగమణి, ఎ ఎర్రమ్మ, కె. చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

# " రైల్వే ట్రాక్ మెయింటెనర్ల సమస్యలు పరిష్కరించండి.."



## ఏ ఐ ఆర్ టి యూ జోనల్ అధ్యక్షుడు బి ఎన్ పాథక్...

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పనిచేస్తున్న రైల్వే ట్రాక్ మెయింటైనర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలని అఖిల భారత రైల్వే ట్రాక్ మెయింటైనర్ల యూనియన్ జోనల్ అధ్యక్షుడు బి ఎన్ పాథక్ విజ్ఞప్తి చేశారు. స్థానిక సీనియర్ డి ఇ ఎన్ కో-ఆర్డినేషన్ జి బి ఎస్ శ్రీనివాస్ ను తన కార్యాలయంలో కలిసిన ఏ ఐ ఆర్ టి యూనియన్ ప్రతినిధులు, రైల్వే భద్రతా కేటగిరీలలో అత్యంత కీలకపాత్ర పోషించే ట్రాక్ మెయింటైనర్లకు జరుగుతున్న అన్యాయాలపై దృష్టి సారించి, వాటిని తక్షణం అరికట్టి, న్యాయం చేకూర్చాలని ఆయన తన వినతి పత్రంలో కోరారు. ట్రాక్ మెయింటెనర్లు ఎండలోనూ, వానలోనూ, తీవ్రమైన చలిగాలుల మధ్య రేయింబవళ్ళు రైలుమార్గంపై నిత్యం విధులు నిర్వహించే ట్రాక్ మెయింటెనర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా స్పౌజ్ కోటా బదిలీలలో భార్యాభర్తల బదిలీ అభ్యర్థనలను పరిశీలించి తక్షణమే తగు నిర్ణయం తీసుకొని ఆమోదించాలని కోరారు. ట్రాక్ మెయింటెనర్లకు సరఫరా చేసే రక్షణ పరికరాలు రక్షక్ వ్యవస్థ సక్రమంగా పనిచేసే విధంగా చూడాల్సిన బాధ్యత సంబంధిత ఉన్నతాధికారులపై ఉందన్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ట్రాక్ మెయింటైనర్లకు అందిస్తున్న రక్షణపరికరాలు సరిగాపనిచేయడం లేదని, వాటిపై తక్షణచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రోజురోజుకూ వేగవంతమైన రైళ్ల ట్రాఫిక్ సంఖ్య పెరుగుతున్నదని, వన్య ప్రాణులు, క్రూరమృగాల సంచారం నేపథ్యంలో రాత్రి వేళల్లో పహారా విధుల్లో ఇద్దరేసి చొప్పున సిబ్బందిని నియమించాలని సూచించారు. సీనియర్ ట్రాక్ మెన్ కార్మికులకు రూ.2400, 2800ల గ్రేడ్ పే కల్పించాలని, కార్యాలయ విధులు, ట్రాలీ డ్యూటీలకు బదిలీ అయిన సీనియర్ ట్రాక్ మెన్‌లను వెంటనే ట్రాక్ విధులకు పంపించాలని కోరారు. ట్రాక్ పరిరక్షణ దృష్ట్యా అనుభవజ్ఞులైన సిబ్బంది అత్యంత అవసరమని ఆయన తన వినతి పత్రంలో పేర్కొన్నారు.వేసవి, వర్షాకాలంలో ట్రాక్ సెక్షన్‌లో పనిచేసే గ్యాంగ్‌లకు భోజన విరామ సమయంలో విశ్రాంతి తీసుకునే స్థలం లేకపోవడంతో ట్రాక్ మెన్ అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున ప్రతి సెక్షన్‌లో ట్రాక్ మెన్ ల సౌకర్యార్థం రెస్ట్ రూమ్‌లను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. పురాతన కాలం నుండి ఉపయోగిస్తున్న పరికరాలను (పనిముట్లను) ఆధునీకరించాలని కోరారు. ట్రాక్ మెన్‌లను కార్యాలయ పనులకు కాకుండా (బదులు) ట్రాక్ నిర్వహణ పనులకే పరిమితం చేయాలని, కార్యాలయ అవసరాల కోసం వేరుగా క్లార్క్‌లను నియమించాలని సూచించారు. భద్రతా పరమైన కారణాలరిత్యా అన్ని లెవెల్ క్రాసింగ్‌ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, గేట్ కీపర్లపై జరిగే అనుచిత ప్రవర్తనలను పర్యవేక్షించాలని కోరారు.ఈ సమస్యలపై తగిన చర్యలు తీసుకుని ట్రాక్ మెయింటెనర్లకు న్యాయం చేయాలని ఆయన అధికార యంత్రాగాన్ని విజ్ఞప్తి చేశారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

– సిఐటియు



**చిలమత్తూర్ రూరల్ మేజర్ న్యూస్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, (అనుబంధం) అంగన్వాడి, ఆశ, పంచాయతీ కార్మికులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సమ్మెకు సంఘీభావంగా బ్యాంకులు, సబ్ రిజిస్ట్రార్, తహశీల్దార్ సహా పలు ప్రభుత్వ కార్యాలయాలు మూసి వేసి బంద్ కు సకరించాలని కోరారు. కార్మిక హక్కుల పరిరక్షణ, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, సమాన పనికి సమాన వేతనం అమలు వంటి డిమాండ్లతో కార్యకర్తలు నినాదాలు చేశారు. తాసిల్దార్ కార్యాలయం నుండి కింద బస్టాండ్ వరకు ర్యాలీగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వెంకటేష్, రామచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విబి రాంజీ పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. గ్రామీణ కార్మికులకు ఉపాధి హామీ కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ సమ్మె నిర్వహిస్తున్నామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుధాకర్, అంగన్వాడి వర్కర్స్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి శోభారాణి, ఈశ్వరమ్మ, రామతులసి, శారద, షాహీర, తులసి, పుణ్యవతి, నాగరత్న, ఆశ కార్మిక సంఘం నాయకులు లక్ష్మి ,శోభ,అరుణ, వరలక్ష్మి, రెడ్డమ్మ, నరసింహ, నారాయణప్ప, నాగరాజు, గోపాలప్ప, నాగమణి, వేణు, అశ్వర్థ రెడ్డి, రజియమ్మ, రాధిక, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కార్యదర్శి : డాక్టర్ డి శ్రీనివాస్ మూర్తి



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం నాచేపల్లి గ్రామానికి చెందిన తిప్పేస్వామి అలియాస్ షావుకారి కుమారుని సిరా పట్టణంలోని మంజునాథ కళ్యాణమండపం లో వివాహం జరిగినది ఈ కార్యక్రమునకు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాస్ మూర్తి హాజరు ఆశీర్వదించారు వధూవరు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప డీలర్ లోకేష్ ,నరసప్ప ,నాచేపల్లి కరి బూతే గౌడ్ ,డాక్టర్ కృష్ణమూర్తి, ఎస్ తిప్పేస్వామి ,జవనడుకు రంగ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలంటూ మండలంలో సమ్మె

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం కేంద్రంలోని 12న దేశవ్యాప్తంగా సమ్మె నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలంటూ మండలం ఐసి ఐ సి టి ఎస్ అధికారులు అంగడవాణి వర్కర్లు అంగడవాణి హెల్పర్లు ఆశా వర్కర్లు ఈ సమ్మె కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించి గుడిబండ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం చేసిన లేబర్ కోడ్ రద్దు చేయాలంటూ అంగడవాణి ఉద్యోగులకు వేతనాలు పెంచాలి లేబర్ అంశాలపై దేశవ్యాప్తంగా సమ్మె మండలంలో ఈ సమ్మె కార్యక్రమం లోని మండలం అంగడవాణి ఉద్యోగులు అంగడవాణి హెల్పర్లు ఆశా వర్కర్లు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెను నిర్వహించారు.






## లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

### దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలిపిన కర్మిక సంఘాల నాయకులు

**రాప్తాడు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి అని వామపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు . గురువారం లేబర్ కోడ్ రద్దుకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో సిఐటియు, విద్యార్థి , అంగన్వాడి ,వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక బైపాస్ కూడల నుండి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని లేబర్ కోడ్ లు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉన్నాయని దీని ద్వారా కార్మికులకు పని సమయం పెరిగి ఒత్తిడికి లోనవుతారని అన్నారు . కార్మికుల హక్కులను కాల రాసేందుకు బిజెపి ప్రభుత్వం ఇలాంటి ప్రజా వ్యతిరేక చట్టాలను తెస్తుందని వెంటనే కార్మిక చట్టాలను సవరణ చేసి లేబర్ కోడ్ లను రద్దు చేయాలని లేకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పోతులయ్య , రామాంజనేయులు తదితర కార్మిక సంఘాల నాయకులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు .

## మండలంలోని శివమాల స్వాములకు ఇరుముడి కార్యక్రమం



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలంలోని శ్రీశైలం మల్లికార్జున స్వామి వారికి శివమల స్వాములు గుడిబండ లక్ష్మీ దేవస్థానం సన్నిధిలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మడకశిర సమన్వయకర్త ఈరలకప్ప అడ్వకేట్ అశ్వత్ నారాయణ గుడిబండ జడ్పిటిసి మరియు అగలి మండల్ ఇంచార్జ్ బి ఎన్ భూతరాజు మాజీ సింగల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్ మాజీ ఎంపీపీ ఎల్ కే నరసింహప్ప కదురప్ప పెట్రోల్ బంక్ తిప్పేస్వామి రంగప్ప లింగరాజు శివమల స్వాములు కుటుంబ సభ్యులు ముఖ్య నాయకులు శివమల స్వాములకు ఇరుముడి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## కోటి సుధాకు ఘన సన్మానం

### రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా నియామకంపై హర్షం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్య దర్శిగా నూతనంగా నియమితులైన జడ్పిటిసి కోటి సుధా బాజాపా తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రామోహన్ ఘనంగా సత్కరించారు. మర్యాదపూర్వకంగా ఆమెను కలిసిన నాయకులు, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సుధా నివాసంలో ఈ అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆమె నిరంతర కృషి మరియు పార్టీ పట్ల ఉన్న నిబద్ధతకు ఈ పదవి దక్కిందని, రాష్ట్రవ్యాప్తంగా మహిళా మోర్చాను బలోపేతం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గోవింద్ గంగులప్ప జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామాంజనేయులు తదితర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.

## ఎస్టీయూ ధర్నాకు సంపూర్ణ మద్దతు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయు ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టరేట్ వద్ద చేపడుతున్న ధర్నాకు వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల అయినప్పటికీ కనీసం మధ్యంతర బృతి కూడా ప్రకటించకుండా, 12వ పిఆర్సి కమిషన్ వేయకుండా కాలయాపన విమర్శించారు. ఉపాధ్యాయుల ఆర్థికపరమైన అంశాలు డిఎ లు, ఐ ఆర్ పై దృష్టి సారించకుండా ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం 2019 జూలైలోనే ఉద్యోగ ఉపాధ్యాయులకు 27% మధ్యంతర భృతి ప్రకటించి ఉపాధ్యాయులను ఆదుకోవడం జరిగిందని,కానీ నేడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా కేవలం కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వెంటనే మభ్యంతర భృతి 30% ప్రకటించాలని, పెండింగ్ డిఏలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. ఎస్టీయూ చేపట్టిన ధర్నా కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్ ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ గోవింద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరమణప్ప, రవీంద్రారెడ్డి జిల్లా నాయకులు గోపాల్,నారాయణ, సురేష్, ఆరుడప్ప, సురేష్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి,సిద్ధ ప్రసాద్,రామకృష్ణ,కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తా

### కార్యకర్తల సమావేశంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కుందుర్పి మేజర్ న్యూస్:** కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, రాజకీయాల్లో మాటల కంటే చేతలకు ప్రాధాన్యత ఇస్తానని" మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. కుందుర్పి వడ్డేపాళ్యం గ్రామంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్థానిక నాయకులను ఆదేశించారు. పార్టీ కోసం నిజాయితీగా, క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, భవిష్యత్తులో వారికి తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమావేశంలో గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. రంగయ్య రాకతో వడ్డేపాళ్యం గ్రామంలో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



# దివంగత దామోదర సంజీవయ్య విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరండి

## మాల మహానాడు నాయకులు డాక్టర్ దినకర్ పిలుపు

**అమరాపురం మేజర్ న్యూస్:** అమరాపురం మండలం నుండి మెడకశిర నియోజకవర్గం పట్టణంలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14న రేపు శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దివంగత దామోదర సంజీవయ్య విగ్రహ ప్రతిష్టాపన కు అత్యధిక సంఖ్యలో మాల సోదరులు తరలి రావాలని దామోదరం సంజీ వయ్య ప్రతిష్టాపన కమిటీ సభ్యుల తరపున మాల మహానాడు నాయకుడు డాక్టర్ దినకర్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ,దామోదరం సంజీవయ్య (1921–1972) ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మరియు భారతదేశంలోనే ఒక రాష్ట్రానికి దళిత వర్గం నుండి ఎన్నికైన తొలి ముఖ్యమంత్రి (1960–1962). అత్యంత పిన్న వయసులో (38 ఏళ్లు) సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన, నిరాడంబరతకు, నిజాయితీకి ప్రతీకగా నిలిచారని అలానే వితంతు పింఛన్లు, వృద్ధాప్య పింఛన్ల వంటి విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. దామోదరం సంజీవయ్య 14 ఫిబ్రవరి 1921న కర్నూలు జిల్లాలో జన్మించారు. విద్య అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో పట్టభద్రులై, మద్రాసులో న్యాయశాస్త్రం (లా) అభ్యసించారని ఆయన తెలియజేశారు. రాజకీయ ప్రస్థానం 1952లో మద్రాసు శాసనసభకు, ఆ తర్వాత ఆంధ్ర రాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ఎన్నికయ్యారు.



ముఖ్యమంత్రి పదవి 11 జనవరి 1960 నుండి 12 మార్చి 1962 వరకు ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశారు. తొలి దళిత ఏఐసీసీ (ఏఐసీసీ) అధ్యక్షుడు: కాంగ్రెస్ పార్టీకి అఖిల భారత స్థాయిలో అధ్యక్షుడిగా పనిచేసిన తొలి దళిత నాయకుడు ఈయనే. కేంద్ర మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వంలో 1964–66 మధ్య కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. సంక్షేమం వితంతువులు, వృద్ధులకు పింఛన్లు, లలిత కళా అకాడమీ స్థాపన, పారిశ్రామిక అభివృద్ధి, కార్మిక సమస్యలపై దృష్టి సారించారని సమాజంలో ప్రతి వ్యక్తి ఆయన ఆదర్శంగా తీసుకొని రాబోవు తరాలకు మార్గదర్శకాలు సూచించడానికి సులువుగా ఉంటుందని డాక్టర్ దినకర్ పేర్కొన్నారు. దివంగత దామోదరం సంజీవయ్య విగ్రహ ప్రతిష్ట మన కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## 10 వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ లు పంపిణీ

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిలమత్తూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలల్లో 10 వ తరగతి విద్యార్థులకు రక్షా అకాడెమీ కి చెందిన జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ మేరకు కంపెనీ ప్రతినిధులు రమాశ్రీ, హారిక, ప్రభాకర్ రెడ్డి, షాహిద్, ఓంకార్ రెడ్డి, శాంతరాజులు ఆయా పాఠశాలలకు వెళ్లి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు హనుమంతరెడ్డి, సాల్మన్ రాజ్, హెచ్ఎం లు శశికళ, సునీత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ నిర్వహించిన సిఐటియు

**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ మండలం ఉద్దేహళ్ గ్రామంలో బుధవారం సిఐటియు పిలుపు మేరకు కనేకల్ బళ్లారి ప్రధాన రహదారిని నిర్బంధించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ భారత ప్రజల పైన మోపుతున్న జీఎస్టీ మరియు ఒక లీటర్ పెట్రోల్ 60రూపాయలు కొనుగోలు చేసి నూట పది రూపాయలు అమ్మడం అలాగే డీజిల్ 50 రూపాయలు కొనుగోలు చేసి 85 రూపాయలు అమ్మడం ఉపాధి కూలీలకు 300 రూపాయలు కూలిని కుదించి 250 రూపాయలు చేసి కూలి దినాలను పెంచడం ఉపాధి హామీ పథకం పనులకు కేంద్రము 90 శాతం రాష్ట్రం 10 శాతం ఉన్న నిధులను 40 శాతం రాష్ట్రము 60 శాతం కేంద్రాన్ని వ్యతిరేకిస్తున్నాం అలాగే కార్మికులకు 1947లో చేసిన 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కుదించి నాలుగు కోడులుగా విభజించి ప్రజల పైన రైతుల పైన అనుకోకుండా జీఎస్టీలు పెంచి కానీ జీఎస్టీ తగ్గించామని చిన్న డ్రామా ఆడి ఎక్కడా గాని కుటుంబ వినియోగ వస్తువుల పైన గాని వస్త్రాలపైన గాని ఇనుప కడ్డీలు పైన గాని జీఎస్టీ ఏమీ తగ్గలేదు మధ్యతరగతి చిన్నతరగతి కుటుంబాలు నేటికి కష్టాల్లోనే ఉంటున్నాయి. గత సంవత్సరం యూరియా కోసం రైతులు బజార్లో క్యాగట్టి ప్రాణాలు కోల్పోయారు. కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో అంతరాయం ఏర్పడినందున రైతులు భారీగా నష్టపోయారు. అలాగే ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు వీఆర్ఏలు వెలుగు వివోలు ప్రభుత్వ ఉద్యోగులపై ప్రత్యేక యాపులు తెచ్చి వేధింపులు గురిచేసి కొంతమంది ఉద్యోగస్తులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి వల్లే వాటికి నిరసనగా వామపక్షాలు ఫిబ్రవరి 12వ తారీఖు భారతదేశంలోని 29 రాష్ట్రాలు నిరసన గల వ్యక్తం చేశాయి అందుకు ప్రతిపక్షాలు ఉద్యోగ సంఘాలు పూర్తిగా మద్దతు పలకడంతో ధర్నా కార్యక్రమం విజయవంతం అయింది. అంతేకాకుండా కనీసం శవానికి ఇచ్చే గుడ్డను సైతం జీఎస్టీ అమ్ముకున్న ఘనుడు మోడీ అన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయడానికి రాబోవు రోజుల్లో లేబర్ కోట్లు వల్ల జరిగే నష్టాలను వివరించడానికి ధర్నా కార్యక్రమం నిర్వహించాము. ఈ కార్యక్రమంలో అమాలి యూనియన్ నాయకుడు పెన్నయ్య, హరిజన రాముడు, సుంకన్న, సూరి, వన్నూర్ స్వామి, హమాలీలు, డ్రైవర్లు, మెకానికులు భారీగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కారనురాకుడిగా ఓబులేసు మరియు సిఐటి నాయకులు పాల్గొన్నారు.



# నూతన కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

## ఏపీ ఎన్ జి జి ఓ తాలూకా అసోసియేషన్ డిమాండ్



**ఉరవకొండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, నూతన కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని ఏపీ ఎన్ జి జి ఓ తాలూకా అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు ధన శేఖర్, అరుణమ్మ, ఎం. ప్రసాదరావు, అశ్వర్థ నారాయణ డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల ఫోరం పిలుపు మేరకు గురువారం నియోజకవర్గ కేంద్రం ఉరవకొండలో దేశవ్యాప్త సమ్మె నిర్వహించగా, ఏపీ ఎన్జీ జీవో తాలూకా సమాఖ్య తమ వంతు మద్దతు తెలిపి, సంఘీభావం ప్రకటించింది, సమ్మెలో భాగంగా సిఐటియు నాయకులు గవి మఠం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్ మాట్లాడుతూ నూతన కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించి పెన్షనర్లకు అదనపు క్వాంటం అమలు చేయాలని కోరారు. సిపిఎస్ ఉద్యోగుల కోసం జీవో నెంబర్ 57 అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులతో కలిసి ఆర్ ఐ రామకృష్ణ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీ జీవో తాలూకా అసోసియేషన్ సభ్యులు విజయ కుమార్, పర్తప్ప, బాలకృష్ణ, సిఐటియు నాయకులు, సిపిఎం నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

## దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలిపిన కర్మిక సంఘాల నాయకులు

**రాప్తాడు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి అని వామపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు . గురువారం లేబర్ కోడ్ రద్దుకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో సిఐటియు, విద్యార్థి , అంగన్వాడి ,వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు



ఈ సందర్భంగా స్థానిక బైపాస్ కూడల నుండి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని లేబర్ కోడ్ లు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉన్నాయని దీని ద్వారా కార్మికులకు పని సమయం పెరిగి ఒత్తిడికి లోనవుతారని అన్నారు . కార్మికుల హక్కులను కాల రాసేందుకు బిజెపి ప్రభుత్వం ఇలాంటి ప్రజా వ్యతిరేక చట్టాలను తెస్తుందని వెంటనే కార్మిక చట్టాలను సవరణ చేసి లేబర్ కోడ్ లను రద్దు చేయాలని లేకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పోతులయ్య , రామాంజనేయులు తదితర కార్మిక సంఘాల నాయకులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు .



# ఉల్లాసంగా ఉత్సాహంగా

## హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 9వ వార్షికోత్సవం

**గార్లదిన్నె, మేజర్ న్యూస్:** శింగనమల మండలంలోని లోలూరు గ్రామ సమీపంలో, హర్ష టయోటా ఎదుట ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు, ఉపాధ్యాయులతో కళకళలాడింది. పండుగ వాతావరణంలో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. సింగనమల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కౌలుట్లయ్య, టూ టౌన్ సీఐ శ్రీకాంత్, ఎస్సై విజయ్ కుమార్, పాఠశాల సీఈఓ ప్రతాప్ రెడ్డి, జీఎం రామసుబ్బారెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**శ్రద్ధతో చదివితేనే విజయం :** డీఎస్పీ శ్రీనివాసరావులి విద్యార్థులు శ్రద్ధతో చదివితేనే ప్రయోజకులవుతారని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేలా మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ప్రతి రోజు పాఠశాలకు హాజరవుతూ, స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని పేర్కొన్నారు.

**చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి :** సీఐ కౌలుట్లయ్యలి చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపితే మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**విలువలతో కూడిన విద్యే నిజమైన విద్య – సీఈఓ ప్రతాప్ రెడ్డిలి:** తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు, నైపుణ్యమైన అధ్యాపక బృందం, సౌకర్యవంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.

**పది ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించాలిలి** పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పోటీ భావనతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

**విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి :** ఏజీఎం శంకర్ నారాయణ క్రమశిక్షణకు నిదర్శనమే హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని పేర్కొన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అలవరచుకోవాలని సూచించారు. విద్యను సవాల్‌గా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి యాన్యువల్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగు, హిందీ పాటలకు నృత్యాలు, ఆటపాటలతో ప్రేక్షకులను అలరించారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.





# ఘనంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి 69వ జన్మదిన వేడుకలు.



**మడకశిర, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి, ప్రస్తుత సి డబ్ల్యు సి సభ్యులు నీలకంఠాపురం రఘువీర రెడ్డి 69 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలో ఉన్న రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద గురువారం నాయకులు కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సుధాకర్, డాక్టర్ రవిశంకర్, మండల అధ్యక్షులు మంజునాథ్, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం..



**మడకశిర,మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలో ఉన్న శ్రీ భూమానంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి గురువారం బుక్క పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు స్వామివారి ఆశీర్వాదాలు వారు అందుకున్నారు.




## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న ఎల్ఐసి ఉద్యోగులు

కదిరి, మేజర్ న్యూస్: ఇన్సూరెన్స్ రంగంలో 100శాతం విదేశీ పెట్టుబడిలను వ్యతి రేకిస్తూ ఎల్ఐసిలో క్లాస్ త్రీ అండ్ ఫోర్ ఎంప్లాయిస్ రిక్రూట్మెంట్ వెంటనే నిర్వహించాలని, అలాగే నాలుగు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను విలీనం చేయాలన్నటువంటి డిమాండ్ తో గురువారం ఎల్ఐసి కదిరి క్లాస్ త్రీ అండ్ ఫోర్ ఎంప్లాయిస్ సమ్మెలో పాల్గొన్నారు.ఈ సమ్మె దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఎంప్లాయిస్ చేస్తున్నతరుణంలో ఎల్ఐసిక్లాస్ త్రీ అండ్ ఫోర్ ఎంప్లాయిస్ ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎల్ఐసిలో వెంటనే క్లాస్ త్రీ ఫోర్ ఎంప్లా యిస్ రిక్రూట్మెంట్ జరగాలని పనిభారం పెరిగిపోయిందన్నారు. ఎల్ఐసి లో రిక్రూ ట్మెంట్ లేక దాదాపు పది సంవత్సరాలు అయిందన్నారు. పనిభారం పెరిగి పాలసీ దారులకు మెరుగైన సేవలు అందించలేని పరిస్థితి ఉన్నదన్నారు. వెంటనే క్లాస్ త్రీ అండ్ ఫోర్ ఎంప్లాయిస్ రిక్రూట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షులు రఘునాథ రెడ్డి, సభ్యులు నీలానందరెడ్డి, రామాంజ మాట్లాడుతూ ఇన్సూ రెన్స్ రంగంలో 100శాతం విదేశీ పెట్టుబడులు పెట్టడం వలన లాభాలు వాళ్ళ దేశాలకు మాత్రమే తీసుకెళ్తారని చెప్పారు. మన భారత దేశ సమాజానికి ఏమాత్రం ఉపయో గించారని,అలాగే నాలుగు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను ఏకం చేసి వాటిని బలమైన ఇన్సూరెన్స్ కంపెనీగా చేయాలని అన్నారు.ఈ సమ్మె కార్యక్రమంలో సంఘ సభ్యులు శివ,భారతి, హేమావతి, లక్ష్మీ ప్రసన్న, రామకృష్ణ, అనంత రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోదీ నియంతృత్వ పాలనకు అంతం పలుకుదాం

**4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి**
**సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**




కదిరి టౌన్, మేజర్ న్యూస్: కేంద్రంలోని నరేంద్ర మోదీప్రభుత్వం నియంతృత్వ పాలనకు అంతం పలుకుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. వేమయ్య యాదవ్ మాట్లాడుతూ త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 చట్టాలకు పాతరేసి 4కోడ్లుగా మార్చి ముందుకు సాగుతున్న బీజేపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి,ఆర్టీసీ, బ్యాంకులు,ఆశ, అంగన్వాడీ, సంఘటిత అసంఘటిత కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతాంగ ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని 3 వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి రైతుకు భూములను దూరం చేసే స్థితికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా నాయకులు మధు నాయక్, సిపిఐ తాలూకా కార్యదర్శి నల్ల జోడు పవన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్ అలీ, అంగన్వాడి జిల్లా కార్యదర్శి సుశీల, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, మహిళా సంఘం నాయకురాలు శోభారాణి, సోఫియా ఆటో యూనియన్ నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**-అనుమానం ఉన్న వ్యక్తుల ఇంటి ముందు మృతదేహాన్ని ఉంచిన బంధువులు**



బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :- సమస్య పరిష్కారం అయ్యేంతవరకు శవం ను తీయమన్న బంధువులు మండలం పరిధిలోని పడమటి కోడి పల్లి గ్రామానికి చెందిన బోయ వీరేష్ 28 గత వారం రోజుల క్రితం పడమటి కోడిపల్లి,బొబ్బర్లపల్లి గ్రామాల మధ్య అనుమానాస్పదంగా ముక్కు చెవుల నుండి రక్తం వచ్చి పడి ఉన్న వీరేశను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా గురువారం వీరేశ్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతి చెందిన వీరేష్ ను అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులపై కచ్చితంగా వీరేష్ మృతి కి వీరే కారణం అయి ఉంటారని అనుమానం ఉన్న వ్యక్తి ఇంటి ముందు శవంను ఉంచి బంధువుల ఆందోళన ఆందోళనకు దిగారు. వీరేశ్ చావుకు కారణమైన వ్యక్తులను అరెస్ట్ చేసేంతవరకు మృతిచెందిన వీరేష్ శవంను తీయమని బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు.

# కార్మికులు కర్షకుల కడుపు కొడుతున్న కేంద్రం... సిపిఎం




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను పారిశ్రామిక వేత్తలకు ధారాదత్తం చేస్తూ కార్మిక, వ్యవసాయ కూలీల కడుపు కొట్టేలా కేంద్రంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన నూతన విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక సిపిఎం, సిఐటియు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దశాబ్దాలుగా కార్మి కుల రక్షణ, హక్కుల అమలు కోసం కొనసాగిస్తున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, పారిశ్రామిక వేత్తలకు, యాజమాన్యానికి ఉపయోగ పడేలా, కార్మికుల గొంతు నొక్కేలా నూతన చట్టాలను చేపట్టడం జరిగిందన్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కూలీల కు జీవనోపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరుతో పాటు, అమ లు చేస్తున్న విధానాలను తొలగిస్తూ నూతన విధానాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకాని నిర్వహణకు గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10శాతం అందించేవని వాటిని మారుస్తూ కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40 శాతం నిధులు కేటాయించేలా నూతన విధానాన్ని అమలు చేయడం వలన రాష్ట్రాలపై అదనపు భారం పడి ఉపాధి హామీ పథకం కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్మికుల చట్టాలు సవరణ, ఉపాధి హామీ పథకంలో చేపట్టిన నూతన విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నూతన విధానాల ద్వారా లక్షలాది కార్మిక కర్షక కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి నెలకొంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సత్వరమే నూతన విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మహిళా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దిల్షాద్, సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు మండల కార్యదర్శి బాబు జాన్, అంగన్వాడి కార్యదర్శి రజియా, ఆశా కార్యదర్శి అమీన్, సిఐటియు నాయకులు ముస్తఫా, ఓబులేసు, భాష, రహీం, రఫీ, పకీరప్ప అంగ న్వాడి, ఆశా కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సమ్మెకు మద్దతుగా కార్యాలయాల మూసివేత... సిపిఐ




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కార్మికుల హక్కుల సాధన కోసం చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం సిపిఐ నాయకులు స్థానిక ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులను బందు చేయించి జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు.. కార్మికులు తమ నిరంతర పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను, రక్షణ చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్య పరుస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ, పారిశ్రామికవేత్తలకు వంత పాడేలా నూతన విధానాలను చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా లక్షలాది కార్మిక కుటుంబాలు వీధిన పడాల్సి వస్తుందని, తమ హక్కుల గురించి, వాటి అమలు గురించి, ప్రశ్నించే హక్కు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు, దేశ ఆర్థిక అభివృద్ధిలో కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని అటువంటి కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రం లోని కూటమి ప్రభుత్వం చేపట్టిన విధానాల తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పురవీధులలో ర్యాలీ నిర్వ హించి, ఈ మేరకు తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ కార్మికులు, సిపిఐ నాయకులు ఆదినారాయణ, శంకర, రాధాకృష్ణ, నాయుడు, చిన్నప్ప, మధు తదితరులు పాల్గొన్నారు.




### విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు

# మంత్రి నారా లోకేష్ కృషి

**– టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కె పి.సల్మాన్ ఖాన్**

కదిరి టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో విద్యార్థుల్లో మెరుగైన విద్యాప్రమాణాలు నెలకొల్పేందుకు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పి.సల్మాన్ ఖాన్ పేర్కొన్నారు. కె పి.సల్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ , ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు జరగకుండా చదువుకోవడానికి వీలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ 1200 కోట్ల రూపాయలు విడుదల చేసినందుకు విద్యార్థుల తరపున విద్యార్థుల తల్లిదండ్రుల తరపున మంత్రి నారాలోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డు ఇంచార్జ్ విశ్వ, తెలుగు యువత నాయకులు లోకేష్ తెలుగు యువత నాయకుడు రాజశేఖర్, 12 వార్డ్ ఇంచార్జ్ కోలార్ ఫరీద్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**- కదిరిలో సిపిఎం సిఐటియు నాయకులు ర్యాలీ**




కదిరి, మేజర్ న్యూస్: లేబర్ కోడ్లు రద్దు చేయాలి, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేసి పాత పద్ధతిలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా గురువారం కదిరి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అంగన్వాడి వర్కర్స్, ఆయాలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు భారీ ర్యాలీ తో వెళ్లి మానవహారం చేపట్టారు.సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబుల మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి, బ్రిటిష్ కాలంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ గా మార్పు చేయడాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసల్లాగా మారతారని, ప్రస్తుతం అనుభవిస్తున్న హక్కులన్నీ కోల్పోతారన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, జీతభత్యాలు అడిగే హక్కు, కనీస వేతనాలు పొందే హక్కు, ఉద్యోగ భద్రత వంటివి కోల్పోతారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీల కడుపు కొట్టడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని విబి జి రాంజీ పథకంగా మార్చిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్లు తీసుకొచ్చాయని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలు ఆపకపోతే కార్మిక వర్గం మరింత ఉధృతంగా పోరా డాలని పిలుపు నిచ్చారు. ఈ సమ్మెకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జగన్మో హన్ , సిఐటియు పట్టణ కార్యదర్శి బాబ్ జాన్ శాంతి భాయి, బ్యాంకు ఉద్యోగులు హేమ సుందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సుజాత, ప్రమీల, ఎలిజిబెత్ రాణి, లక్ష్మీదేవి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, అంజనమ్మ, మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాల్, జనార్దన్, బాలకృష్ణ, సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు శివప్రసాద్, ఫక్రుద్దీన్, కొండయ్య, రైతు సంఘం నాయకులు శివన్న, శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, సిఐటియు నాయకులు రామ్మోహన్, ఫాజిల్, సుధాకర్, కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలు పరిష్కరించాలి.. ఎంపీపీ

**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తే.. మనల్ని ఆదరిస్తారని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి సూచించారు. గురువారం ఎంపీడీవో పోల్లప్ప అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్నిఏర్పాటు చేశారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవి సమీపిస్తా ఉందని గ్రామాలలో రామిరెడ్డి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. అలాగే గ్రామాలలో వీధిలైట్లు, సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. సమావేశంలో మండలంలో జరుగుతున్న ప్రగతిని అధికారులు సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపీ టీసీలు, మండల అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

### మహర్షి సినిమాను తలపిస్తున్న
## మాకొడికి గ్రామ అభివృద్ధి

**సెట్టూరు మేజర్ న్యూస్ :-** మాకొడికి పాఠశాల అభివృద్ధి కోసం గ్రామం వైపు పారిశ్రామిక వేత్తల అడుగులు సొంత ఊరిపై మమకారం, చదువుకునే పిల్లల భవిష్యత్తు పట్ల బాధ్యతను చాటుకున్నారు మాకొడికి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త . చౌడప్ప తుమకూరులో ' అవనీష్ ఎంటర్ప్రైజెస్ అధినేతగా రాణిస్తున్న ఆయన, తన గ్రామంలోని పాఠశాల అభివృద్ధి కోసం రూ. 1,00,116/- విరాళంగా ప్రకటించి తన పెద్దమనసును చాటుకున్నారు.



### రాజకీయ నిబద్ధత.. సేవా దృక్పథం

టీడీపీ నాయకులు అమిలినేని సురేంద్ర బాబు పై ఉన్న అభిమానంతో, ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామ విద్యావ్యవస్థ బలోపేతం కావాలని చౌడప్ప ఈ నిర్ణయం తీసుకున్నారు. వ్యాపార రంగంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, తన మూలాలను మర్చిపోకుండా పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం. "మన ఊరి పిల్లలు గొప్పగా చదువుకున్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుంది. అమిలినేని సురేంద్ర బాబు స్ఫూర్తితో నా వంతు సహాయంగా ఈ విరాళాన్ని అందజేస్తున్నాను." ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు పాఠశాల సిబ్బంది చౌడప్ప కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఉదారత మరెందరో యువ పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

### రామలింగేశ్వరను సన్మానించిన
## జై భీమ్ యూనియన్

**కదిరిఅర్బన్, మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా ఆదోని డిపో నందు హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ పదోన్నతి పై కదిరి డిపోకు ఏఎస్ఐగా వచ్చిన రామలింగేశ్వర ను గురువారం కదిరి డిపో జై భీమ్ అసోసియేషన్ యూనియన్ నాయకులు పూలమాలలు వేసి, దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మొదటగా రామలింగేశ్వర ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ నాయకులు ఆర్ .జి. నాయక్, రవి నాయక్, రామచంద్ర, బాల సుందర, తిరుపాలు, ఉత్తప్ప, గంగాద్రి, గంగరాజు, శేఖర్, కుల్లయప్ప, ఎన్.జి గంగాద్రి తదితరులు ఉన్నారు.



## అగళి లో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు ధర్నా



**అగళి మేజర్ న్యూస్:** మండలం లోని అంగనవాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అగళి గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా వెళ్లి బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ కి సరిపోను నిధులు కేటాయించని కారణంగా 2024 నుండి అంగనవాడిలకు వేతనాలు పెంచలేదని 2027 నుండి లబ్దిదారుల ఆహారానికి సంబంధించిన నిధులు పెంచలేదని, లబ్ది దారుల లిస్ట్ తగ్గించడానికి పోషణ ట్రాకర్, ఈ కేవైసీ, ఎఫ్ ఆర్ ఎస్ వంటి యాప్ లను తెచ్చారని అంగన్వాడీలకు కూడా దీని కారణంగా అధికారుల వేధింపులు, పని ఒత్తిడి పెరుగుతున్నాయన్నారు. ఇటీవల గుజరాత్ హైకోర్టు అంగనవాడి వర్కర్లకి రూ.24 వేల 800 వందల, హెల్పర్లకు రూ.20300 ఇవ్వాలని ఇచ్చిన తీర్పును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని,లేబర్ కోడ్ లు అమలు చేయకపోతే కార్మిక సంఘాలు కూటమిగా ఏర్పడి సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు కనీస వేతనం రోజుకి రూ.178 రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాలన్నారు.అలాగే బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ ను అమలోకి తెచ్చింది విద్యుత్ సవరణ బిల్లును విత్తనాల సవరణ బిల్లును బడ్జెట్ సమావేశంలో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వ రంగం సిద్ధం చేసిందని రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి లేబర్ కోర్టుకు వ్యతిరేకంగా పోరాడాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల పి లుపునిచ్చింది.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు అంగన్వాడీ హెల్పర్లు సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన కార్మికులు




**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెద్దవడుగూరు గుత్తి రోడ్డు కూడలి వద్ద లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా సిపిఎం సిఐటియు మరియు సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు దస్తగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు 4 లేబర్ కోసం తేవడం జరిగిందని దీనివలన కార్మికులు తమ హక్కులను కోల్పోతారని ఎన్నో సంవత్సరాలు పోరాడి సాధించుకున్న యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు తో పాటు చాలా హక్కులను కోల్పోవడం జరుగుతుందని కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడి లు మరియు ఆశ వర్కర్లు మాట్లాడుతూ అంగన్వాడీలకు పనికి తగిన వేతనం ఇవ్వాలని వేతనాన్ని 26000 వేల రూపాయలు పెంచాలని యాప్ లను తీసివేసి ఒకే యాప్ కిందికి చేయాలని ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వ సెలవులు మెటర్నరీ లీవులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కనీస వేతనాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ నాయకులు సురేంద్ర మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మండల అధ్యక్షులు మద్దిలేటి అంగన్వాడీలు నాగరాణి ఆశా వర్కర్ల నాయకురాళ్ళు కామాక్షి లక్ష్మీ. పలువురు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మరియు పంచాయతీ కార్మికులు చేనేత సంఘం నాయకులు రైతు సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిమ్మమాంబ ఉత్సవాలను విజయవంతం చేయండి



**తలుపుల, మేజర్ న్యూస్:** మహా శివరాత్రి పండుగ పురస్కరించుకొనిఈనెల 14,15,16, న నంబులపూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను నందు జరగనున్న తిమ్మమాంబ ఉత్సవాలను జయప్రదం చేయాలని మండల కన్వీనర్ మేడా శంకర్ పాత్రికేయ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉత్సవాలలో ఉచిత రవాణా సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, భోజనం వసతి ఉంటుందని తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చి ఈ ఉత్సవాలు తిలకించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పరిహారం ఇచ్చి
## తొలగించండి

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** 2018 సంవత్సరంలో రోడ్డు విస్తరణలో భాగంగా లేపాక్షి నుండి కంచిసముద్రంకి వెళ్లే దారి లో ఉన్న ఇళ్లను తొలగించాలని అధికారులు నిర్ణయించారు ఇందులో భాగంగా గతంలో అక్కడు ఇల్లు వున్న కొంతమందికి నష్టపరిహారం కూడా చెల్లించారు , అప్పటినుండి మరో నలుగురికి ఇప్పటివరకు నగదు వారి అకౌంట్లోకి పరిహారం పడలేదు కావున అధికారులు పరిహారం ఇచ్చి తొలగించాలని అక్కడ ఉన్న ఇండ్ల యజమానులు కోరుతున్నారు , 2018 లో నలుగురికి పరిహారం నగదు వారి అకౌంట్లోకి పడలేదని వాపోయారు, నలుగురిలో సానియా కు 3,45,582,ఆదిలక్షమ్మకు 5,34498, అన్వర్ 6,72826, అంజినమ్మ కు 3,23,500 రూపాయల నగదు ప్రభుత్వం నుంచి మంజూరైనట్లు 2018లో తెలిపారని అప్పటినుండి ఇప్పటివరకు ఒక్క రూపాయి నగదు కూడా జమా కాలేదని తెలిపారు , ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిహారం అందేలా చూడాలని వారు కోరుతున్నారు.



**తహసిల్దార్ సౌజన్య లక్ష్మి వివరణ:-** పరిహారం నగదు జమా కాలేదనేది మా దృష్టికి రాలేదు ఎవరైనా నగదు జమా కాలేదని మా దృష్టికి తీసుకువస్తే వెంటనే వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



## తిమ్మమాంబ ఉత్సవాలను జయప్రదం చేయండి

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** ఈనెల 14, 15,16వ తేదీలలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నంబులపూలకుంట మండలం తిమ్మమ్మమర్రిమాను వద్ద నిర్వహిస్తున్న తిమ్మమాంబ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాదు తెలిపారు. గురువారం ఎంపీపీ ఛాంబర్ నందు ఏర్పా టుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ప్రసాద్ ఆధ్వర్యంలో తిమ్మమాంబ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కదిరి ప్రాంతంలోని ప్రతి కుటుంబం ఉత్సవాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కదిరి ప్రాంతాన్ని టూరిజం హబ్ గా ఏర్పాటు చేయాలన్న కోరికతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఉత్సవాలను ఏర్పాట్లను పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలను ప్రజలందరూ తిలకించాలని ఆశిస్తున్నట్లు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అక్షరాస్యతే అభివృద్ధికి పునాది..

### ఎంపీడీవో రామకుమార్

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక వెలుగు కార్యాలయంలో అక్షరాస్యత పెంపొందింపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్షర ఆంధ్ర కార్యక్రమం గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో రామ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ అక్షరాస్యులవ్వాలి, చదువు, జీవన ప్రమా ణాలను మెరుగుపరచడమే కాకుండా సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుంది. అక్షరాస్యతతోనే స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయిని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అక్షర ఆంధ్ర సూపర్వైజర్ సుధాకర్ మాట్లాడుతూ మండ లంలో అక్షరాస్యతశాతం పెంపు కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక చదువు, వ్రాత నేర్పించడం లక్ష్యమని చెప్పారు. ఏపీఎం జయంతి మాట్లాడుతూ, వెలుగు సీసీలు, సీసీస్ వాలంటీర్లు సమన్వయంతో పనిచేస్తూ లర్నర్స్‌కు అవసరమైన సహాయం అంది స్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా లర్నర్స్‌కు పెన్సిల్స్, షార్పనర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు, సీసీస్ వాలంటీర్లు, లర్నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుత సంచారం.. భయాందోళనలో ప్రజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పంతులచెరువు గ్రామ శివారులో చిరుత పులి సంచరించిన కాలి గుర్తులు గొర్రె కాపరులు గుర్తించి గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. నిరంతరం పశువులు, పంటల సాగు చేసుకున్న రైతన్నలు పొలాల వైపు వెళ్లాలంటే చిరుత పులి, పిల్లలు సంచారంతో భయాందోళనలకు గురవుతున్నారు. సంబంధిత అధికా రులు వెంటనే స్పందించాలని కోరారు.

### గాజులవారిపల్లి తండా

## చలో సేవాఘడ్ పోస్టర్ల ఆవిష్కరణ




**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** ఈనెల 13,14, 15 తేదీల్లో గుత్తి మండలం నిర్వహించే సేవాలాల్ ఉత్సవాలకు జయప్రదం చేయాలని గురువారం మండలంలోని గాజులవారిపల్లి తండా నందు కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి నీ దేశవ్యాప్తంగా బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను మహిళలు మేధావులు ఉత్సవాలకు జరుపుకుంటాము. సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని భాగంగా పండగదినంగా జరుపుకొని పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఈనెల కదిరి 22వ తేదీ నాడు భోగ్ బండారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి తిరుపాల్ నాయక్, ఎంపీటీసీ గోపాల్ నాయక్, శ్రీనివాసులు నాయక్, వెంకటేష్ నాయక్, శివా నాయక్, రవి నాయక్, గోపాల్ నాయక్, రామ్మూర్తి నాయక్ ,తిరుపాల్ నాయక్, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ బడ్జెట్ సమావేశం

**పెనుకొండ అర్బన్, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం నగర పంచాయతీ సమా వేశం చైర్మన్ ఉమర్ ఫరూక్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసిన చైర్మన్ ఉమర్ ఫారూఖ్ కౌన్సిలర్లు భాస్కర్ నాయక్, రఘునాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కమిషనర్ సతీష్ కుమార్ పైన అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్సీపీ ప్రభుత్వంలోనే డబుల్ నైన్ రోడ్లు వేయించామని, డివైడర్లు నిర్మించా మని సెంట్రల్ లైటింగ్ సైతం మంజూరు అయిందని చైర్మన్ పేర్కొన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అధికారులు మా మాట వినకుండా కనీసం చిన్నపని చెప్పిన అధికారులు చేయలేక నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఫ్లెక్సీలు తొలగించిన విషయం ఇందులో ఎలాంటి అపార్థంవద్దన్నారు. అయితే డస్ట్ బిన్లో వేయడం పొరపాటేనని ఇది తన దృష్టికి రాకపో వడంతో పొరపాటు జరిగిందన్నారు. ఇక గౌరవ సభ్యులకు 3.84 లక్షల గౌరవ వేతనం ఇచ్చినట్లు పేర్కొన్నారు. కమిషనర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు పెద్దపెద్ద దుకాణాలు లాడ్జిలకు ట్రేడ్ లైసెన్స్



చేయించుకోవాలని దీనివల్ల భద్రత కలిగి ఉంటుందన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు సైతం పొందవచ్చన్నారు. రూ.500 నుంచి 1000 లోపే ట్రేడ్ లైసెన్స్ ఫీజు ఉంటుందన్నారు 2026-27 సంవత్సరానికి రూ.10 కోట్లతో బడ్జెట్ కు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమా వేశంలో వైస్ చైర్మన్ సునీల్ కౌన్సిలర్లు సద్దాం రామాంజనే యులు, శేషాద్రి, గిరి, చంద్రకళ, అంజలి, సంజీవమ్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోర్జరీ సంతకాలతో విలువైన ఇల్లు కాజేయడానికి కుట్ర!!

**• ఐదుగురి అరెస్ట్ • రిమాండ్‌కు తరలింపు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం శారదానగర్‌లో ఫోర్జరీ సంతకాలు, నకిలీ పత్రాలతో విలువైన ఇంటిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఐదుగురిని అనంతపురం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నెల 25 వరకు రిమాండ్ విధించి జిల్లా జైలుకు తరలించారు. శారదానగర్‌కు చెందిన సుసర్ల కనకదుర్గ, సుసర్ల శ్రీలక్ష్మిలు అక్కాచెల్లెల్లు. 2024 నవంబర్ నెలలో కాకినాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరిద్దరూ మృతి చెందారు. ఈ విషయాన్ని గమనించిన పాములపాటి అమర్నాథ్, ఆవుల సుబ్రహ్మణ్యం విలువైన ఇంటిని తమ అధీనంలోకి తీసుకునేందుకు కుట్ర పన్నారు. మృతురాలు కనకదుర్గ పేరుతో బి. శకుంతలకి అనుకూలంగా నకిలీ వీలునామా తయారు చేసి, ఫోర్జరీ సంతకాలు చేశారు. అనుకూల వ్యక్తులను సాక్షులుగా చూపించి వారి సంతకాలు కూడా చేయించారు. ఆ నకిలీ పత్రాల ఆధారంగా శకుంతల నుంచి ఇ. శేఖర్‌కు సాధారణ అధికారం పత్రం రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ తరువాత నగరపాలక సంస్థలో ఇంటి పేరుమార్పు కూడా పూర్తిచేశారు. ఈ వ్యవహారం బయటపడటంతో మృతురాలి వారసుడు సాయి మనోహర్ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఫోర్జరీ, మోసం, కుట్రకు సంబంధించిన సెక్షన్లతో పాటు ఇంటి వద్ద ఉన్న భద్రతా కెమెరాలు ధ్వంసం చేయడం, విద్యుత్ మీటర్లు పగులగొట్టడంపై కేసు నమోదు చేశారు. జిల్లా పోలీసు అధికారి ఆదేశాలతో, అర్బన్ ఉపాధికారి పర్యవేక్షణలో మహిళా పోలీసు స్టేషన్ పరిధిలో సమగ్ర విచారణ జరిపి ఐదుగురిని అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపరిచిన అనంతరం రిమాండ్ విధించారు. అరెస్టైన పాములపాటి అమర్నాథ్‌పై ఇదివరకే ఇదే తరహా నాలుగు కేసులు నమోదై ఉండగా, అవి కోర్టుల్లో విచారణలో ఉన్నాయి. ఈ కేసులో ఇంకా మరికొందరి పాత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి ఆస్తులు కాజేయాలనుకునే వారిపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

### శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవంను

## విజయవంతం చేయండి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని చిన్నకాలువ వీధిలోని కాలువ గట్టుపైన వెలసిన శ్రీభవాని శంకరుల దేవాలయంలో బండారు కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించు శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవంను విజయవంతం చేయాలని గ్రామ ప్రజలు,ఆలయ కమిటి సభ్యులు కోరారు. భవాని శంకరుల దేవాలయంనకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి,బండారు రవికుమార్ వారి కుటుంబ సభ్యులు 1.50 దాదాపు లక్షయాభై వేల రూపాయలతో ప్రసిద్ధి చెందిన శిల్ప కళాకారులతో రూపు దిద్దిన శివ,పార్వతుల విగ్రహాలను గతంలో అందజేశారు. మాఘమాసం శ్రీ మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 15వ తేదీన ఆదివారం శివ,పార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కళ్యాణ మహోత్సవంలో శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం,రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్య నిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి డెకరేషన్ లైటింగ్ కార్యక్రమం,టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల



మారుతీ నాయుడు ఆధ్వర్యంలో కట్టెల కోలన్న కార్యక్రమం,శింగనమల మత్స్యకార సంఘం వారు 10వేలు విరాళం అందించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంనకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మరియు బండారు లీలావతి,బండారు రవికుమార్ వారి కుటుంబ సభ్యులు హాజరవుతారని తెలియజేశారు. అంగరంగ వైభవంగా నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్సవంనకు శింగనమల గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలు,స్వామివారి భక్తాదులు,నియోజకవర్గ ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## అమరాపురంలో ఆశా వర్కర్ల సమ్మె విజయవంతం

అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 12: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు సిఐటియు అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, కనీస వేతనం, ఉద్యోగ భద్రత మరియు ఇతర వసతుల కోసం డిమాండ్ చేస్తూ సమ్మెలు మరియు నిరసనలు చేపట్టారు. వారి ప్రధాన డిమాండ్లు కనీస వేతనాలు తక్కువ వేతనాలతో పనిచేస్తున్న తమకు సరైన వేతనం అందించాలి. ఉద్యోగ గుర్తింపు ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా



గుర్తించి, 62 ఏళ్ల వరకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సౌకర్యాలు పింఛన్, ఈఎస్ఐ, ఆరోగ్య బీమా మరియు రక్షణ పరికరాలు కల్పించాలి. ఇతర డిమాండ్లు పనిభారం తగ్గించడం మరియు ఇతర పనులు (నాన్ హెల్త్ టాక్స్) ఆపడం. 2024 చివరిలో జరిగిన నిరసనల నేపథ్యంలో, ఏపీ ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించింది. మార్చి 2025లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశా వర్కర్లకు కొన్ని వరాలు ప్రకటించారు. పదవీ విరమణ వయస్సు పెంపు 60 ఏళ్ల నుండి 62 ఏళ్లకు పెంచారు. గ్రాట్యుటీ పదవీ విరమణ చేసిన వారికి రూ. 1.50 లక్షల వరకు గ్రాట్యుటీ సౌకర్యం. ప్రసూతి సెలవులు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు (మొదటి 2 ప్రసవాలకు). గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను, అలాగే వర్తమాన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, కమిటీ సభ్యులు యోగానంద, సిఐటియు నాకు నాయకురాలు నాగమణి, అనసూయ, హనుమక్క, తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

## హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 9వ వార్షికోత్సవం

**గార్లదిన్నె, మేజర్ న్యూస్:** శింగనమల మండలంలోని లోలూరు గ్రామ సమీపంలో, హర్ష టయోటా ఎదుట ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 9వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు, ఉపాధ్యాయులతో కళకళలాడింది. పండుగ వాతావరణంలో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. సింగనమల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కౌలుట్లయ్య, టూ టౌన్ సీఐ శ్రీకాంత్, ఎస్సై విజయ్ కుమార్, పాఠశాల సీఈఓ ప్రతాప్ రెడ్డి, జీఎం రామసుబ్బారెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.





**శ్రద్ధతో చదివితేనే విజయం : డీఎస్పీ శ్రీనివాసరావు**

విద్యార్థులు శ్రద్ధతో చదివితేనే ప్రయోజకులవుతారని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేలా మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ప్రతి రోజు పాఠశాలకు హాజరవుతూ, స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని పేర్కొన్నారు.

**చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : సీఐ కౌలుట్లయ్య**

చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపితే మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**విలువలతో కూడిన విద్యే నిజమైన విద్య – సీఈఓ ప్రతాప్ రెడ్డి**

తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు, నైపుణ్యమైన అధ్యాపక బృందం, సౌకర్యవంతమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.

**పది ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించాలి**

పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పోటీ భావనతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

**విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : ఏజీఎం శంకర్ నారాయణ**

క్రమశిక్షణకు నిదర్శనమే హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని పేర్కొన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అలవరచుకోవాలని సూచించారు. విద్యను సవాల్‌గా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి:** యాన్యువల్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగు, హిందీ పాటలకు నృత్యాలు, ఆటపాటలతో ప్రేక్షకులను అలరించారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.



